




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 20 జూన్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 201

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. త్రయోదశి ఉ.6.27, అనూరాధ సా.5.40, వర్జ్యం రా.11.26 నుంచి 1.05 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.55 నుంచి 10.45 వరకు తిరిగి 2.53 నుంచి 3.43 వరకు

## అగ్నిలో పుస్తకాలు కాలొచ్చు
# జ్ఞానం కాలదు

● బిహార్‌లో నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన మోడీ ● నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం ● విశ్వవిద్యాలయాలు మన విజ్ఞానానికి ప్రతీకలంటూ ప్రధాని ప్రశంసలు ● కశ్మీర్‌లో మోడీ యోగా.. 7 వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు! ● అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు భారీ కార్యక్రమం





బిహార్‌లోని రాజ్‌గిర్‌లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర వి.అర్లేకర్, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం అని పేర్కొన్నారు. పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించిందని కొనియాడారు.

6లో

## నేడు అమరావతి పర్యటనకు
# చంద్రబాబు

● ఉండవల్లి ప్రజావేదిక నుంచి ఉదయం 11 గంటలకు పర్యటన ప్రారంభం ● రాజధాని ప్రాంతంలోని నిర్మాణాలను పరిశీలించనున్న సీఎం ● రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రాంతంలోనూ సీఎం పర్యటన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు అమరావతి ప్రాంతంలో పర్యటించనున్నారు. ఉండవల్లి ప్రజావేదిక నుంచి పర్యటనను ప్రారంభించనున్నారు. రాజధాని ప్రాంతంలోని నిర్మాణాలను ఆయన పరిశీలిస్తారు. రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని కూడా ముఖ్యమంత్రి సందర్శించనున్నారు.
అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్డును పరిశీలిస్తారు. ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, మంత్రులు, జడ్జీల గృహ సముదాయాలను పరిశీలిస్తారు.





## దాడి చేస్తే ధీటుగా స్పందిస్తాం!

● పరస్పర సహాయం చేసుకుంటామని పుతిన్-కిమ్ ● మాది సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అని వెల్లడి

వివరాలు-6లో

## బాధ్యతలు స్వీకరించిన
# పవన్‌కళ్యాణ్

● ఉప ముఖ్యమంత్రిగా తొలి సంతకంతోనే అన్నదాతలకు అండ ● వదినమ్మ ఇచ్చిన పెన్నుతో పవన్ పవర్ ఫుల్ సంతకం ● విజయవాడ క్యాంప్ ఆఫీసులో ప్రత్యేక పూజలు ● ఆనాడు చెప్పారు... ఈనాడు చేసారంటూ ప్రశంసలు



ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లో గట్టిగా వినిపిస్తున్న పేరు. సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ తాను పవర్ స్టార్ అని నిరూపించుకున్నారు.

వివరాలు-3లో

## టైటానిక్ షిప్‌లా బీఆర్ఎస్



● దెబ్బకొడితే బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోయింది ● ఉద్యమకారులకు ద్రోహం చేస్తే ఏమవుతుందో ఇప్పటికైనా తెలుసుకో కేసీఆర్ ● సంగారెడ్డి బీజేపీ కార్యకర్తల అభినందన సభలో నూతన ఎంపీ రఘునందన్ రావు

వివరాలు-2లో

## ఏపీ హోమ్ మంత్రిగా
# వంగలపూడి అనిత

● గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగంపై ఉక్కుపాదం మోపుతాం ● దిశ పోలీస్ స్టేషన్ల పేరును మారుస్తామన్న హోంమంత్రి ● సోషల్ మీడియాలో మనోభావాలు దెబ్బతీస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక ● రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత



2లో

గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగంపై మరియు అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపడతామని రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



ఓట్లు ఎక్కువగా పడే చోట యోగా చేస్తే బెటర్ సార్

## ఇంటర్ విద్యార్థులకూ
# ఉచిత పాఠ్యపుస్తకాలు


● ఈ విద్యా సంవత్సరం నుంచి బుక్స్, బ్యాగ్ అందజేయాలని ఆదేశాలు ● ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ ● మాట ఇచ్చిన 3 రోజుల్లోనే హామీ అమలు ● వెంటనే చర్యలు చేపట్టి జీవో విడుదల చేసిన అధికారులు

ఏపీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూళ్లు, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్‌ల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయనుంది.

వివరాలు-2లో




## తైవాన్ చేతికి అమెరికా
# సాయుధ డ్రోన్లు



6లో

● శత్రువులకు చుక్కలు చూపిస్తామంటున్న ఇరు దేశాలు ● ఈ సాయంలో 1000కిపైగా సాయుధ డ్రోన్లు ఉన్నట్లు వార్తలు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

● ఆరంభ లాభాలు ఆవిరి ● ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

## త్వరలోనే జర్నలిస్టులకు
# ఇళ్ల స్థలాలు

● హైదరాబాద్ జర్నలిస్టు సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు ● జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు ● రాష్ట్ర సమాచార పౌర సంబంధాల రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ● ఖమ్మంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర తృతీయ మహాసభలు



7లో

# ఏపీ పౌరసరఫరాల శాఖలో భారీ దోపిడీ



తెనాలి : ఏపీలో దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా గత ఐదేళ్ల వైసీపీ పాలన సాగించిందని కూటమి నేతలు ఫైర్ అవుతున్నారు. ప్రతి స్కీమ్‌లో స్కామ్ జరిగిందంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగు లోకి వస్తున్నాయి. పౌర సరఫరా శాఖలో సైతం 200 కోట్లకు పైగా భారీ దోపిడి జరిగిందంటూ మంత్రి నాదెండ్ల మనోహర్ కామెంట్ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కందిపప్పు, పంచదార పంపిణీలో తూకంలో మాత్రమే కాకుండా ధరల్లోనూ వ్యత్యాసం ఉందని ధ్వజమెత్తారు. పేదలకు ఇచ్చే రేషన్‌లోనూ వైసీపీ నేతలు అడ్డగోలుగా దోచుకున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రి నాదెండ్ల చేపట్టిన తనిఖీల్లో బండారం బయటపడింది. ప్రతి ప్యాకెట్ 50 నుంచి 80 గ్రాములు తక్కువ బరువే ఉన్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే విచారణకు ఆదేశించిన మంత్రి.. వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు నష్టె చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఇది భారీ కుంభకోణమని, పౌరసరఫరాల శాఖను ప్రక్షాళన చేస్తామని ఆయన చెప్పారు. డీలర్లకు సరఫరా చేసే బియ్యం బస్తాల్లోనూ తూకం తేడా భారీగా ఉంటోందని గుర్తించారు. తూకం ఒక్కటే కాదు. ధరల్లోనూ వ్యత్యాసం ఉంటోంది. నూనె, కందిపప్పు సరఫరాల్లోనే రూ. 200 కోట్లకు పైగా దోపిడీ జరిగిందని చెబుతున్నారు. డీలర్లకు సరఫరా చేసే బియ్యం బస్తాల్లోనూ తూకం తేడా భారీగా ఉంటోందని గుర్తించారు. అయినా బెదిరింపులు, వేధింపులతో డీలర్లు నోరు మెదపడం లేదు. ఐదేళ్లలో పౌరసరఫరాల శాఖలో వందల కోట్ల కుంభకోణాలు జరిగాయని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.

# ఏపీ హోమ్ మంత్రిగా వంగలపూడి అనిత

**● గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడి వినియోగంపై ఉక్కుపాదం మోపుతాం ● దిశ పోలీస్ స్టేషన్ల పేరును మారుస్తామన్న హోమ్‌మంత్రి ● సోషల్ మీడియాలో మనోభావాలు దెబ్బతీస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక ● రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత**



వేద మంత్రోచ్ఛారణల మధ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత

అమరావతి : గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగంపై మరియు అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపడతామని రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.19 గంటల సమయంలో అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ను విచ్చల విడిగా వినియోగించడం జరుగుచున్నదని, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు ఒక టాస్కుఫోర్సును కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలు శాంతి భద్రత విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అటు వంటి సమస్యలు రాష్ట్రంలో పునరావృాఎతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. దిశ చట్టం లేకుండా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారని, ఆ పోలీస్ స్టేషన్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మారుస్తామన్నారు. పోలీస్ శాఖ పరంగా కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. చాలా పోలీస్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు లేకుండా ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యలు అన్నింటినీ రాబోయే రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. తమ పార్టీ నాయకులు, ప్రతినిధుల కోసం కాకుండా ప్రజల కోసం, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ అధికారులు ఎటు వంటి రాజీ లేకుండా పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా విచ్చల విడిగా విమర్శించేలా, వ్యక్తిత్వ హననానికి పాల్పడే విధంగా పోస్టులు పెట్టడాన్ని ఏమాత్రము సహించబోమని ఆమె హెచ్చించారు. ఒక సామాన్య మద్యతరగతి కుటుంబానికి చెందిన తనను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, కొణిదల పవన్ కళ్యాణ్ మరియు కూటమి నాయకులు అందరికీ మరియు పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు అందరికీ ఆమె కృాఎతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన గురతర భాద్యతను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బుధవారం ఉదయం 11.19 గంటల సమయంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హోమ్ మరియు విప్తత్తుల నిర్వహణ శాఖ మంత్రిగా వంగలపూడి అనిత బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం రెండో బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్లో ఆమెకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు.

మంత్రిగా భాద్యతలు చేపట్టేందుకు రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆమెకు వేదపండితులు వూర్ణకుంభంతోను అధికారులు వుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోత్తంగా ఆ భగవంతునికి వూజలు జరిపిన తదుపరి తమ సీటులో ఆసీనులయ్యారు. డిజీపి హరీష్ కుమార్ గుప్తా, హోమ్ ప్రిన్సిఫల్ సెక్రటరీ జి.విజయకుమార్, ఇంటెలిజెన్సు అదనవు డిజీ కుమార విశ్వజిత్, రైల్వేస్ డిజీ త్రిపాఠి ఉజాల, అడిషనల్ డిజీ (లా ఆర్డర్) ఎస్.బాగ్చీ, ఎపిఎస్పీ అదనవు డిజీ అతుల్ సింగ్, డిఐజీ రాహుల్ దేవ్ శర్మ, పోలీస్ పెర్సనల్ ఐజీ పి.వెంకటరామి రెడ్డి, ఎస్.ఇ.బి. ఐజీ రవి ప్రకాష్, ఎస్పీఎఫ్ ఐజీ త్రివిక్రమ్ వర్మ, ఏపీఎస్పీ డిఐజీ రాజకుమారి తదితర పోలీస్ అదికారులతో పాటు పలువురు అనధికారులు మంత్రికి వుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

## పవన్ ఓఎస్డీగా కేరళ క్యాడర్

# తెలుగు ఐఏఎస్ కృష్ణ తేజ



అమరావతి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు ఆయన తన టీమ్‌ను ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నారు. కేరళ క్యాడర్ తెలుగు ఐఏఎస్ అధికారి కృాఎష్ణతేజను డిప్యూటేషన్‌పై ఏపీకి రప్పించి ఆయనను ఓఎస్డీగా నియమించుకునే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. కృాఎష్ణ తేజ ఇప్పటికే పవన్ ను కలిశారు. చంద్రబాబు కూడా కృాఎష్ణతేజ అంశాన్ని చంద్రబాబు దృాఎష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ పరంగా ఆయనను ఏపీకి డిప్యూటేషన్ పై తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఐఏఎస్ అధికారి కృాఎష్ణతేజ పవన్ కల్యాణ్ వీరాభిమాని. గత వారం కృాఎష్ణతేజను జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా పవన్ ప్రత్యేకంగా ప్రశంసించారు. కృాఎష్ణతేజ ప్రస్తుతం కేరళలోని త్రిస్సూర్ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్నారు. బాలల హక్కుల రక్షణలో త్రిస్సూర్ జిల్లా దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. దీని వెనుక జిల్లా కలెక్టర్ కృాఎష్ణతేజ కృాఎషి ఎంతో ఉంది. త్వరలోనే ఆయన ఈ పురస్కారం అందుకోనున్నారు. కృాఎష్ణతేజ ఎంతో సమర్థుడైన అధికారిగా గుర్తింపు పొందారు. కేరళలో వరదలు ప్రళయం సృాఎష్టించిన సమయంలో ఆయన చూపించిన చొరవ జాతీయ స్థాయిలో ఆకట్టుకుంది. ఆ సమయంలో కృాఎష్ణతేజ అలెప్పీ జిల్లా సబ్ కలెక్టర్ గా ఉన్నారు. ఆ తర్వాత కాలంలో ఆయనను కేరళ పర్యాటక శాఖ డైరెక్టర్ గా నియమించారు. అనంతరం త్రిస్సూర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృాఎష్ణ తేజ కేరళ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తూ ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతికి కృాఎషి చేస్తున్నారని పవన్ భావిస్తున్నారు. కృాఎష్ణ తేజ విధి నిర్వహణలో చూపిన అంకిత భావాన్ని పవన్ ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. ఆయన తన విధినిర్వహణలో ప్రజలకు మరింతగా సేవలు అందిస్తూ ఉద్యోగులకు, యువతకు స్ఫూర్తినిస్తున్నాయని అంటున్నారు. డిప్యూటీ సీఎంగా తన బాధ్యతల విషయంలో కృాఎష్ణతేజ అనుభవం ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ గట్టి నమ్మకంతో ఉన్నారు.


# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**● ప్రభుత్వ యంత్రాంగంలో పూర్తి ప్రక్షాళన ● 19 మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం ● సీనియర్ ఐఏఎస్ శ్రీలక్ష్మి, రజత్ భార్గవ్‌లకు షాక్..!**




అమరావతి.... రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన చంద్రబాబు సర్కార్ పాలనలో దూకుడు పెంచింది. ప్రభుత్వ యంత్రాంగంలో పూర్తిగా ప్రక్షాళన చేపట్టింది. ఇందులో భాగంగానే గత వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్ల మార్పు వంటి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. 19 మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ ప్రసాద్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వ్యవసాయ ముఖ్య కార్యదర్శిగా రాజశేఖర్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా శశి భూషణ్, పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా అనిల్ కుమార్ సింఘాల్, కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా గోపాల్ కృాఎష్ణ, జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్‌గా సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా సిద్ధార్థ్ జైన్‌లను ప్రభుత్వం నియమించింది. సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మితో పాటు రజత్ భార్గవ్‌ను సాధారణ పరిపాలన శాఖ (జీడీఏ)లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.

# రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు




అమరావతి.. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు. 21వ తేదీ ఉదయం 9.46 నిమిషాలకు ఏపీ అసెంబ్లీ సెషన్ ప్రారంభం అవుతోందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. 21, 22వ తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక అసెంబ్లీ సెషన్ జరగనుంది. ప్రొటెం స్పీకర్ ఎన్నిక తర్వాత.. ఈ సెషన్‌లో ఇటీవల కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. టీడీపీ కూటమికి సభలో ఫుల్ మెజార్టీ ఉండటంతో స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఇక, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత తొలిసారిగా జరుగుతోన్న అసెంబ్లీ సెషన్ ఇదే కావడంతో రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సమావేశాలకు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ హాజరు అవుతారా లేదా అని ఆసక్తి నెలకొంది. అసెంబ్లీ సమావేశాల్లో అధికార టీడీపీ, ప్రతిపక్ష నేతల మధ్య ఎలాంటి డైలాగ్ వార్ నడుస్తుందోనని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# టైటానిక్ షిప్‌లా బీఆర్ఎస్

**● దెబ్బకొడితే బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోయింది ● ఉద్యమకారులకు ద్రోహం చేస్తే ఏమవుతుందో ఇప్పటికైనా తెలుసుకో కేసీఆర్ ● ఓడీఎఫ్.. బీడీఎస్ పరిశ్రమ ఉద్యోగులకి వర్క్ ఆర్డర్లు పెంచుతామని హామీ ● సంగారెడ్డి బీజేపీ కార్యకర్తల అభినందన సభలో నూతన ఎంపీ న్న రఘునందన్ రావు**



హైదరాబాద్.. మెదక్ పార్లమెంటు సీటు బీఆర్ఎస్ గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పాయని..మెదక్ పార్లమెంట్ లో ఆరడుగులు ఉన్నోడు, గద్ద ముక్కోడు, డబ్బులున్నోడు ఉన్నాడు కాబట్టి వాళ్లే గెలుస్తారని అనుకున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మెదక్ లో తాను దెబ్బకొడితే బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోయిందన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. టైటానిక్ షిప్ లా బీఆర్ఎస్ పరిస్థితి తయారయ్యిందని విమర్శించారు. నాలాంటి తెలంగాణ ఉద్యమకారులకు ద్రోహం చేస్తే ఏమవుతుందో కేసీఆర్ ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్ అయినప్పుడే జనాలు సీఆర్ఎస్ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సంగారెడ్డి వరకు మెట్రో కావాలన్న జగ్గారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. ఎంపీ అంటే సంగారెడ్డి వరకు మెట్రో పక్కా అనే నినాదంతో పని చేస్తానన్నారు. పార్టీలకతీతంగా నాకు ఓట్లేసి నాపై నమ్మకంతో గెలిపించారని కొనియాడారు. ఓడీఎఫ్, బీడీఎస్ పరిశ్రమ ఉద్యోగులకి వర్క్ అర్డర్లు పెంచుతామని హామీ ఇచ్చారు. మెదక్ లో బీజేపీ ఎలాగో గెలవదని మా నాయకులు పక్క నియోజకవర్గాలకి వెళ్లారని ఎంపీ రఘునందన్ రావు గుర్తుచేశారు. చీమల దండు కట్టి బలిసిన దొరల్ని ఓడించామన్నారు. జగ్గారెడ్డిపై ఎంపీ రఘునందన్ రావు పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఆయన వుట్టింది బీజేపీలోనే పెరిగింది కూడా అందులోనే గెలిచింది బీజేపీలోనే అన్నారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దుడు ఆయన్నే చూసి నేర్చుకోవాలని మండిపడ్డారు. ఓటేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త ఎమ్మెల్సీల ఎంపిక షురూ

## తెరపై వర్మ, దేవినేని పేర్లు!



అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరడంతో ప్రస్తుతం ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలపై జోరుగా చర్చ జరుగుతోంది. ఎన్నికల సందర్భంగా ఆయా నేతలకు టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇవ్వడంతో ఎవరికి ఆ పదువులు దక్కుతాయోనని ఆసక్తి నెలకొంది. అయితే, పొత్తు ధర్మాన్ని పాటించి టీడీపీ, జనసేన చెరో రెండు స్థానాలు తీసుకుంటాయా లేక ఆ రెండింటిని చంద్రబాబే తీసుకుంటారా అని ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలోనే పిఠాపురం సీటును త్యాగం చేసి పవన్‌ను గెలిపించేందుకు తీవ్రంగా కృాఎషి చేసిన వర్మకు, అదేవిధంగా మైలవరంలో వసంత కృాఎష్ణ ప్రసాద్ కోసం సీటును వదులుకున్న దేవినేని ఉమకు ఇస్తారని టీడీపీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. కాగా, అసెంబ్లీ సమావేశాల తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్సీలపై నిర్ణయం తీసుకునే ఛాన్స్ కనిపిస్తోంది.

## నేడు బాధ్యతలు స్వీకరించనున్న

# ఎనిమిది మంది మంత్రులు




అమరావతి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాడిన ఎన్డీయే కూటమిలోని ఎనిమిది మంది మంత్రులు రేపు ( గురువారం) తమ పదవి బాధ్యతలను స్వీకరించనున్నారు. రేపు ఉదయం 7 30 గంటలకి మంత్రి వాసంశెట్టి సుభాష్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆ తర్వాత ఉదయం 9 గంటలకు ఐటీ మంత్రిగా టీజీ భరత్ పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక, ఉదయం 9.30కి మంత్రి నిమ్మల రామానాయుడు బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే, ఉదయం 10.30కి గొల్లపల్లి దేవదాయ కమిషనర్ కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక, రేపు ఉదయం 10.35 గంటలకు మంత్రి సవిత పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఉదయం 11.15 గంటలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే, సాయంత్రం 5 గంటలకు మంత్రి కందుల దుర్గేష్ బాధ్యతలను చేపట్టనున్నారు. కాగా, ఇవాళ ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. దీంతో పాటు తొలిరోజే తన పరిధిలోని శాఖల హెచ్ఓడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్

**● 14 ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ పెంపు ● వరి క్వింటాకి రూ. 2300**




న్యూఢిల్లీ : రైతులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. వరి, రాగి, మొక్కజొన్న, జొన్న, పత్తితో సహ 14 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరి కనీస మద్దతు ధరను రూ. 117 పెంచినట్లు సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. ఈ మద్దతు ధర పెంపుతో క్వింటా వరి ధర రూ. 2300కి చేరుతుంది. పంటల ఉత్పత్తి వ్యయం కన్నా 1.5 రెట్లు ఎంఎస్‌పీని కేంద్రం ఆమోదించింది. నూనెగింజలు, పప్పుధాన్యాలకు అత్యధికంగా మద్దతు ధరను పెంచారు.

కొత్త ధరల ప్రకారం క్వింటాల్‌కి.. కందిపప్పుకు రూ. 7500, మినుములకు రూ. 7400, పెసరకు రూ. 8682, వేరు శనిగకు రూ. 6783, పత్తికి రూ. 7121, జొన్నకు రూ. 3371గా ఉంది. తాజా నిర్ణయంతో రైతులు దాదావుగా రూ. 2 లక్షల కోట్ల ఎంఎస్‌పీ అదనంగా లభిస్తుందని, గత సీజన్‌తో పోలిస్తే ఇది రూ. 35,000 ఎక్కువ అని మంత్రి చెప్పారు. ఇదే విధంగా క్వింటా చొప్పున రాగులకు రూ. 4,290, సజ్జలకు రూ. 2,625, మొక్కజొన్న రూ.2,225 వద్ద రేట్లను నిర్ణయించారు. హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈ ఏడాది చివర్లో ఈ రాష్ట్రాలకు ఎన్నికలు జరగబోతున్నాయి.

# ఏపీకి వాతావరణ శాఖ బిగ్ అలర్ట్

## రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు వాతావరణ శాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. నైరుతి రుతు పవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రానున్న రెండు రోజుల పాటు మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అక్కడక్కడ భారీ ఈదురుగాలులతో కూడిన వర్షంతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే ఇండ్ల నుండి బయటకు రావాలని సూచించింది. రెండు రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

# ప్రధాని పర్యటనలో భద్రతా వైఫల్యం

**● కాన్వాయ్‌పైకి చెప్పులు విసిరిన దుండగులు**

**● వారణాసిలో ఘటన**



వారణాశి : ప్రధాని నరేంద్ర వెూడీ పర్యటనలో భద్రతా ఉల్లంఘన జరిగింది. ఇటీవల వారణాసిలో పర్యటించేందుకు ప్రధాని మోడీ వెళ్లారు. ఈ సవుయంలోనే భద్రతా వైఫల్యం జరిగింది. ప్రధాని బుల్లెట్ ప్రూఫ్ కాన్వాయ్ రద్దీగా ఉన్న ప్రాంతం నుంచి వెళ్తున్నప్పుడు కాన్వాయ్‌పైకి చెప్పులు విసిరారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. అయితే, ఇందుకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేశారా..? లేదా..? అనే విషయంపై స్పష్టత రాలేదు. ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినప్పటికీ ఈ ఘటన చోటు చేసుకుంది. మంగళవారం రోజున ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మోడీ వారణాసికి వెళ్లారు. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథ ఆలయంలో గంగా హారతి కార్యక్రమానికి హాజరయ్యారు. గతంలో పంజాబ్‌లో కూడా ఇలాగే ప్రధాని మోడీ భద్రతలో వైఫల్యం ఎదురైంది. కొన్ని నిమిషాల పాటు ఓ ఫ్లై ఓవర్‌పై కాన్వాయ్ నిలిచిపోయింది.



## జగన్ అసెంబ్లీకి రావాలి.. సమస్యలపై మాట్లాడాలి : మంత్రి పయ్యావుల కేశవ్

● సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి సంబంధించి అర్థవంతమైన చర్చ జరగాలన్న కేశవ్ ● బాబు సారథ్యంలో జవాబు దారీతనంతో కూడిన పారదర్శక పాలన అందిస్తామని హామీ

మాజీ ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీకి రావాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. బుధవారం ఆయన అసెంబ్లీలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... శాసన సభ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి సంబంధించి అర్థవంతమైన చర్చలు జరగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తామన్నారు. జగన్ సభకు వచ్చి... ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఇప్పుడు సభలో స్వపక్షమైనా... విపక్షమైనా తామే అన్నారు. ప్రజల కోసం ఏ పాత్ర పోషించడానికైనా సిద్ధంగా ఉంటామన్నారు.

**సమావేశాల నిర్వహణ, తదితర అంశాలపై సమీక్ష**

బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఈ నెల 21, 22 తేదీల్లో అసెంబ్లీ నిర్వహణ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన దస్త్రాలపై సంతకాలు చేశారు. అనంతరం సమావేశాల నిర్వహణ, తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

# బాధ్యతలు స్వీకరించిన పవన్‌కళ్యాణ్

● ఉప ముఖ్యమంత్రిగా తొలి సంతకంతోనే అన్నదాతలకు అండ ● వదినమ్మ ఇచ్చిన పెన్నుతో పవన్ పవర్ ఫుల్ సంతకం ● విజయవాడ క్యాంప్ ఆఫీసులో ప్రత్యేక పూజలు ● ఆనాడు చెప్పారు... ఈనాడు చేసారంటూ ప్రశంసలు




అమరావతి : పవన్ కల్యాణ్... ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ లో గట్టిగా వినిపిస్తున్న పేరు. సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ తాను పవర్ స్టార్ అని నిరూపించుకున్నారు. 100 శాతం విన్నింగ్ రేట్ తో పోటీచేసిన 21 అసెంబ్లీ, 2 లోక్ సభ స్థానాల్లో విజయకేతనం ఎగరేసి... ఒక్కచోట కూడా గెలవలేడని ఎగతాళి చేసినవారితోనే ఒక్కచోట కూడా ఓటమన్నదే లేకుండా గెలిచాడంటూ పొగిడించుకున్నారు. అంతేకాదు టిడిపి, జనసేన, కూటమిని ఒక్కచోటికి చేర్చి వైసిపిని చిత్తుచేయడంలో పవన్ దే కీలక పాత్ర. ఇలా ఏపీ రాజకీయాలను మలుపుతిప్పిన పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. డిప్యూటీ సీఎంగానే కాదు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా ప్రజలకు సేవ అందించేందుకు పవన్ సిద్దమయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటే మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పవన్ కల్యాణ్ ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ క్యాంప్ ఆఫీసులో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన పండితుల వేదమంత్రోచ్చరణల మధ్య బాధ్యతలు స్వీకరించారు. చాంబర్ బయట డిప్యూటీ సీఎం అన్న బోర్డు, సీటులో పవన్ కల్యాణ్ హుందాగా కూర్చుని సంతకం చేయడం చూసిన మెగా ఫ్యాన్స్, జనసైనికులకు వూనకాలతో ఊగిపోతున్నారు. ఇటీవలే 'కొణిదల పవన్ కల్యాణ్ అనే నేను' అన్న మాటలు విన్న ఫ్యాన్స్ ఇప్పుడు ఆయన మంత్రిగా సంతకాలు చేస్తుంటే చూసి తరించారు. పవన్ కల్యాణ్ తన అన్నావదినలు చిరంజీవి-సురేఖ దంపతులను కన్న తల్లిదండ్రుల మాదిరిగా చూసుకుంటారు. గతంలో స్టార్ హీరోగా వున్నా... ఇప్పుడు డిప్యూటీ సీఎంగా మారినా అన్నావదినలపై ప్రేమ ఆయన ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. అయితే చిరంజీవి దంపతులు కూడా పవన్ ను తమ సొంత బిడ్డలాగే చూసుకుంటారు. ఇటీవల ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత పవన్ అన్నావదిన కాళ్లు మొక్కుతూ ఆశీర్వాదం తీసుకున్న వీడియో అందరినీ ఆకట్టుకుంది.

అయితే ప్రమాణస్వీకారం సమయంలో పవన్ కల్యాణ్ సాధారణ ఐదు పదిరూపాయల పెన్నుతో సంతకం చేసారు. ఇది ఆయన సింప్లిసిటీకి నిదర్శనం అయినా తమ అభిమాన నటుడి చేతిలో అలాంటి పెన్ను చూసి అభిమానులు కాస్త నొచ్చుకున్నారు. ఈ విషయం గ్రహించిన చిరంజీవి భార్య సురేఖ మరిదికి ఏకంగా లక్షల విలువచేసే అరుదైన పెన్నును బహుమతిగా ఇచ్చారు. వదినమ్మ అవురూపంతో అందించిన ప్రత్యేకమైన ఆ పెన్నును చూసి పవన్ మురిసిపోయారు. ఈ సందర్భంగా వదినమ్మ సురేఖ పవన్ ను ఓ కోరిక కోరారు. మంత్రిగా తాను ఇచ్చిన పెన్నుతోనే తొలి సంతకం చేయాలని ఆమె కోరారు. దీంతో తెలుగు ప్రజల ఆకాంక్షలను నిజం చేసే తన అమూల్యమైన సంతకాన్ని వదినమ్మ ఇచ్చిన పెన్నుతోనే చేసారు పవన్. మంత్రిగా కీలక ఫైళ్లపై తొలి సంతకం స్పెషల్ పెన్నుతో చేసి వదినమ్మకు కోరికను నెరవేర్చారు పవన్.

రాజకీయాల్లోకి రాకముందునుండి పవన్ కల్యాణ్ కు వ్యవసాయం, రైతులు, గ్రామీణ ప్రాంతాల పట్ల మక్కువ చూపించేవారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ శివారులో వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి వీలుచిక్కినప్పుడల్లా అక్కడికి వెళ్లి స్వయంగా వ్యవసాయ పనులు చేసేవారు. ఇలా పవన్ ఫార్మ్ హౌస్ లో పనులు చేసే ఫోటోలు, వీడియోలు కూడా బయటకు వచ్చాయి. ఇలా రెగ్యులర్ గా కాకున్నా అప్పుడప్పుడయినా వ్యవసాయం చేసే పవన్ కు రైతుల బాధలు తెలుసు. అయితే రాజకీయాల్లోకి వచ్చాక తన సొంత డబ్బులతో కష్టాల్లో వున్న రైతులకు ఆర్థిక సాయం చేసారు పవన్. ఇలా కౌలు రైతులకు కోట్లాది రూపాయలు పంచిపెట్టారు. అలాగే అధికారంలోకి వచ్చాక రైతుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందుకోసమే హోంమంత్రి లాంటి పవర్ ఫుల్ మంత్రిత్వ శాఖలను కాదని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను ఏరికోరి తీసుకున్నారు పవన్.

అయితే మంత్రిగా బాధ్యతల స్వీకరించే సంతకమే చరిత్రలో నిలిచిపోయే ఫైలుపై పెట్టారు పవన్. ఉపాధి హామీ పథకం వల్ల కూలీల కొరత ఏర్పడుతోందన్న విషయం అందరికీ తెలిసిందే... కానీ దీని గురించి ఏ నాయకుడు ఆలోచించలేదు. కానీ పవన్ అటు ఉపాధి కూలీలకు, ఇటు రైతులకు మేలుచేసే నిర్ణయం తీసుకున్నారు. ఉపాధిహామీ పథకాన్ని ఉద్యానవన సంబంధిత పనులతో అనుసంధానం చేసే ఫైలుపైనే పవన్ తొలిసంతకం చేసారు. ఇక పంచాయితీరాజ్ శాఖకు సంబంధించిన ఫైలుపై పవన్ రెండో సంతకం చేసారు. ఇప్పటికీ పలు గిరిజన గ్రామాలు పంచాయితీ భవనాలకు నోచుకోకుండా వున్నాయి. దీంతో గిరిజన గ్రామాల్లో గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి సంబంధించిన ఫైలుపై పవన్ రెండో సంతకం చేసారు. ఇలా పవన్ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూనే తన మార్కు పాలనను ప్రారంభించారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయాలన్నది పవన్ కోరిక. ఈ విషయాన్ని గత ఎన్నికల సమయంలోనే భయటపెట్టారు. 2019 లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ ఉపాదిహామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం అంశాన్ని జనసేన మేనిఫెస్టోలో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. రైతు ఆడపడుచుల విన్నపాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇలా ఇచ్చిన మాటలను పవన్ మరిచిపోలేదని... ఇప్పుడు నిలబెట్టుకున్నారని జనసైనికులు గుర్తుచేస్తున్నారు.

## నేడు అమరావతిలో సీఎం చంద్రబాబు పర్యటన



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు అమరావతి పర్యటన ఖరారైంది. సీఎం గురువారం రాజధాని ప్రాంతంలో పర్యటించనున్నారు. ఉండవల్లిలోని ప్రజా వేదిక నుంచి పర్యటన ప్రారంభం కానున్నట్లు సమాచారం. రాజధాని నిర్మాణాలు, శంకు స్థాపన జరిగిన ప్రాంతాన్ని ఈ సందర్భంగా సీఎం సందర్శించనున్నారు. అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, మంత్రులు, జడ్జిల గృహ సముదాయాలకు సంబంధించిన సైట్లు సీఎం పరిశీలించనున్నారు. రాజధాని ప్రాంతంలోని వివిధ నిర్మాణాల స్థితిగతులను తెలుసుకోనున్నారు. ఉండవల్లిలోని ప్రజా వేదిక నుంచి ఉదయం 11 గంటలకు సీఎం పర్యటన ప్రారంభం అవుతుంది. 2015 అక్టోబర్ 22న ఉద్దండరాయుని పాలెంలో రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించనున్నారు. ఐదేళ్ల పాటు తన పాలనలో రాజధాని నిర్మాణాలను నిలిపివేసి.. జగన్ భవనాలను పాడు బెట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 నుంచి 80 శాతం నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను సైతం వైసీపీ ప్రభుత్వం వదిలేసిందని తెలిపారు. గతంలో ప్రతిపక్ష నేతగా రాజధాని పర్యటనకు వెళ్లిన చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంది. మాజీ సీఎం జగన్ గతంలో తొలి కలెక్టర్ల సమావేశానికి ప్రజావేదికను వాడుకుని మరీ, మరుసటి రోజే కూల్చి వేసి ఇంతవరకు శిథిలాలను తొలగించని చోటు నుంచే సీఎం చంద్రబాబు తన పర్యటనను ప్రారంభించనున్నారు. విధ్వంసానికి ప్రతీకగా ఆ ప్రాంతం గురించి అందరికీ తెలియచేయాలనే ఉద్యేశంతో సీఎం దీనిపై ఓ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

## రాజధానిలో సామగ్రి దొంగలపై చర్యలు



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం అమరావతిలో పర్యటిస్తారని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కూల్చి వేసిన ప్రజావేదిక వద్ద నుంచి పర్యటన ప్రారంభమవుతుందని తెలిపారు. సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం అక్కడే చంద్రబాబు మీడియాతో మాట్లాడతారని చెప్పారు. ముందుగా కమిటీలు వేసి రాజధానిలో జరిగిన నష్టాన్ని పరిశీలిస్తామని మంత్రి వివరించారు. టెండర్ల కాలపరిమితి ముగిసినందున కొత్తగా అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. దీనికోసం మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుందన్నారు. పనులు ఎప్పటి నుంచి ప్రారంభించాలనేది క్యాబినెట్‌లో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. రాజధానిలో సామగ్రి దొంగిలించిన వారిపై చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. రాజధానిలో ఇళ్ల స్థలాల అంశం సుప్రీంకోర్టులో ఉందని, న్యాయసలహా తీసుకుని ముందుకెళ్తామని మంత్రి తెలిపారు.

# ఇంటర్ విద్యార్థులకూ ఉచిత పాఠ్యపుస్తకాలు

● ఈ విద్యా సంవత్సరం నుంచి బుక్స్, బ్యాగ్ అందజేయాలని ఆదేశాలు ● ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ ● మాట ఇచ్చిన 3 రోజుల్లోనే హామీ అమలు ● వెంటనే చర్యలు చేపట్టి జీవో విడుదల చేసిన అధికారులు

అమరావతి: ఏపీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూళ్లు, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్‌ల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయనుంది. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 1,08,619 మందికి, రెండో సంవత్సరంలో 92,134 మంది విద్యార్థులు చదవుతున్నారు. వీరందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు అందజేయనుంది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు(జీవో) జారీ చేశారు. జులై 15లోగా వారందరికీ పంపిణీ చేయాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న రెండు లక్షల మందిపైగా పేద విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. త్వరలోనే పుస్తకాలు పంపిణీ కూడా ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం తెలుగు అకాడమీ నుంచి పాఠ్యాపుస్తకాలను సరఫరా చేయనున్నారు. ఇందుకోసం నోడల్ అధికారిగా సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించారు.

మరోవైపు ప్రస్తుతం స్టాక్స్ ఉన్న పుస్తకాలను విద్యార్థులకు తక్షణమే అందజేయాలని, ఒకవేళ సరిపడా పుస్తకాలు లేకుంటే వెంటనే ప్రింటింగ్ కోసం అనుమతివ్వాలని ఏపీ విద్యాశాఖ సూచించింది. ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ఇ టీవల బాధ్యతలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఆ వెంటనే విద్యాశాఖపై సంబంధిత అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై చర్చించారు. స్కూళ్లలో డ్రాపౌట్స్, మధ్యాహ్న భోజనం నాణ్యత సహా పలు అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించే విద్యార్థులకు గత వైసీపీ ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వడం నిలిపివేసిందని తెలుసుకొని ఆశ్చర్యానికి గురయ్యారు. పుస్తకాలు లేకుండా పేద విద్యార్థులు ఎలా చదువుతారని ఆ సమావేశంలోనే అధికారులను ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 12 నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు పంపిణీ పూర్తి చేయాలని లోకేష్ ఆదేశించడంతో అధికారులు ఆగమేగాలపై జూన్ 18న ఉత్తర్వులు (జీవో .28) విడుదల చేశారు. మంత్రి లోకేష్ మాట ఇచ్చిన 3 రోజుల్లోనే దీనిపై ఉత్తర్వులు జారీకావడం విశేషం.



**త్వరలో 'మెగా డీఎస్సీ' నోటిఫికేషన్..**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం 6,100 పోస్టులతో ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను కొత్త ప్రభుత్వం రద్దు చేసింది. సీఎంగా చంద్రబాబు అధికార పట్టాలు చేపట్టగానే 16,347 ఉద్యోగాలకు సంబంధించిన 'మెగా డీఎస్సీ'దస్త్రంపై తొలి సంతకం పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో పాత నోటిఫికేషన్ రద్దుకాగా.. త్వరలోనే కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు కూడా జారీచేశారు. అయితే గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న 4,27,487 మంది అభ్యర్థులు మళ్లీ అప్లయ్ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. కొత్తగా ఏ జిల్లాకైనా దరఖాస్తు చేసుకోవాలనుకుంటే మాత్రం అవకాశం కల్పిస్తారు. ఇందుకు సంబంధించిన పూర్తి విధివిధానాలపై త్వరలోనే నిర్ణయం వెలువడనుంది.

## 24న ఏపీ క్యాబినెట్ తొలి సమావేశం



అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహణ తేదీ ఖరారయ్యింది. ఈ నెల 24న ఏపీ కేబినేట్ తొలి సమావేశం ఉదయం పది గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మొదటి కేబినేట్ సమావేశం జరగనుంది. పలు కీలకమైన అంశాలకు సంబంధించిన విషయాలు కేబినేట్ భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రధానంగా గత ప్రభుత్వం చేసిన తప్పిదాలకు సంబంధించిన విషయాలను కూడా ఈ కేబినేట్ లో కీలకమైన బిల్లులకు సంబంధించిన మార్పులు చేర్పులు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గత ప్రభుత్వానికి సంబంధించిన పథకాలు అనేక సందర్భాల్లో మార్పులు చేర్పులు చేసిన నేపథ్యంలో తాజాగా మరికొన్ని అంశాలపై మార్పులు చేర్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మొట్ట మొదటిసారిగా చట్టాన్ని రద్దు చేయాలని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి ఇవాళ, రేపు తుది కసరత్తు జరుగనుంది. ఈనెల 24వ తేదీన జరగబోయే కేబినేట్ భేటీలో దీనికి సంబంధించి ఆమోదం పొందే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత దీన్ని గవర్నర్ ఆమోదానికి పంపిస్తారు. ఫించన్ విషయం గురించి, మరికొన్ని అంశాలపై కేబినేట్ లో చర్చించనున్నారు.

## న్యాయం చేయకపోతే నిరసన దీక్ష చేస్తా



● గత ప్రభుత్వంలో చాలా అన్యాయం జరిగిందన్న మాజీ ఎమ్మెల్యే ● తన వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనుకుంటే పార్టీకి రాజీనామా చేస్తానన్న జేసీ

తాడిపత్రి : వైసీపీ ప్రభుత్వం తమకు తీవ్ర అన్యాయం చేసిందని తాడిపత్రి మున్సిపల్ చేర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బస్సుల కొనుగోలు విషయంలో జగన్ ప్రభుత్వం తమను దొంగలుగా చిత్రీకరించి జైలుకు పంపించిందని ఆరోపించారు. పది రోజుల్లో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్పీ కార్యాలయం, డీసీపీ ఆఫీస్ ఎదుట తన కుటుంబ సభ్యుతో కలిసి నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు జేసీ ట్రావెల్స్‌పై తప్పుడు కేసులు పెటారని ఆవేదన వ్యక్తం చేశారు. జేసీ ట్రావెల్స్‌పై పెట్టిన తప్పుడు కేసులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తనకు జరిగిన అన్యాయంపై పది రోజుల్లో న్యాయం జరగాలని అన్నారు. తప్పు చేసిన అధికారులను వదిలేసి.. తమను దొంగల మాదిరిగా అర్థరాత్రి వచ్చి అరెస్ట్ చేశారని ఆరోపించారు. 2017 ఏప్రిల్1 తర్వాత బీఎస్ 4 వాహనాలు అమ్మకూడదని, రిజిస్ట్రేషన్ చేయకూడదని పలు రాష్ట్రాల్లో హైకోర్టులు తీర్పు ఇచ్చారని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఏపీని చెడ గొట్టింది ఐఏఎస్, ఐపీఎస్ లేనని ఆరోపించారు. రవాణా శాఖ అధికారులు అంతా అవినీతి పరులే అని అన్నారు. తన బస్సులను అన్నింటినీ ట్రాన్స్ పోర్టు అధికారులు రిపేర్ చేయించి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన పరువు తీసి బయట తిరగకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# పిల్ల కాలువలన్నీ సముద్రంలో కలవాల్సిందే

● జగన్‌పై వ్యతిరేకత ఎజెండాగానే ఎన్నికలు ● కాంగ్రెస్ పార్టీలో వైసీపీ విలీనం అవుతుందంటూ షర్మిల జోస్యం



అమరావతి : పిల్ల కాలువలన్నీ సముద్రంలో కలవాల్సిందేనని వైసీపీ గురించి షర్మిల నర్మగర్భంగా వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ వుట్టిన రోజు సందర్భంగా వేడుకలు నిర్వహించిన తర్వాత విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

ఏపీలో ఈ సారి ఊహించని ఫలితాలు వచ్చాయని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. ఒకే నిర్ణయం మీద ఆధారపడి జరిగిన ఎన్నికలన్నారు.

జగన్ మీద ఉన్న వ్యతిరేకత ఆధారంగా జరిగిన ఎన్నికలని విశ్లేషించారు. ఈ సారి ప్రజలు తమ ఓటు కి న్యాయం జరగాలి అనుకున్నారని.. ప్రజలు మార్పు కోరుకున్నారని స్పష్టం చేశారు. ప్రజల గట్టి నిర్ణయం తీసుకున్నారు కాబట్టే ఈ సారి కాంగ్రెస్ కూడా మంచి ఫలితాలు తీసుకు రాలేక పోయిందన్నారు. ఎన్నికలకు ముందు 8 శాతం ఓటు బ్యాంక్ వస్తుంది అనుకున్నామని.. 64 నియోజక వర్గంలో నేను సభల్లో పాల్గొన్నానన్నారు. అయితే ప్రజలు ఒక్క ఓటు కూడా వృాఏథా కావొద్దనుకున్నారని.. అందుకే జగన్ కు వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. పిల్ల కాలువలు అన్ని సముద్రంలో కలవాల్సిందేనని.. కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రమని షర్మిల వ్యాఖ్యానించారు. వైసిపి నుంచి ఎంత మంది వచ్చినా స్వాగతిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ. ఏ నిర్ణయం తీసుకున్నా కమిటీ ఉంటుంది..పద్ధతి ఉంటుంది. ఆ నిర్ణయం ప్రకారమే సీట్ల పంపిణీ జరిగిందన్నారు. తనపై సుంకర పద్మశ్రీ చేసిన చిల్లర ఆరోపణలు నేను పట్టించుకోలేదని.. వాళ్ళ మీద పార్టీ తరువున కఠిన చర్యలు తీసుకుంటాని ప్రకటించారు.

ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు మంచి ఫలితాలు వచ్చాయని.. రాహుల్ పాదయాత్ర న్యాయం కోసం,ఐక్యత కోసం చేసిన పోరాటం ఫలిచిందన్నారు. ఎంతోమంది గుండెల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరిగిందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాహుల్ కష్టం వల్ల ఎంతో లాభం కలిగిందన్నారు. ప్రతి కార్యకర్త ను గర్వగంగా నిలబెట్టాడని.. రాహుల్ కి మనస్పూర్తిగా వుట్టిన రోజు శుభాకాంక్షలు చెవ్వున్నామన్నారు. బీజేపీ రాహుల్ దెబ్బకు చితికల పడిందని.. ఇండియా బ్లాక్ మంచి ఫలితాలను చూపిందన్నారు. కొద్దిగా ఇండియా బ్లాక్ కష్టపడి ఉంటే రాహుల్ ప్రధాని అయ్యే వారని జోస్యం చెప్పారు.

కడపలో వైసీపీ ఎంపీ ఉన్నాడు...ఎంఎల్ఏ ఉన్నాడు.. అక్కడ ప్రజలు భయభ్రాంతులకు గురి చేశారని. ఓటుకి 3500 పైగా ఇచ్చారని షర్మిల ఆరోపించారు.ు ఒడిస్తే పథకాలు ఆవుతాం అని బెదిరించారన్నారు. నేను ఎంపీగా గెలవక పోవడం టైం మాత్రమేనని.. నేను 14 రోజులు చాలా కష్ట పడ్డాను ..చాలా రూరల్ ప్రాంతాల్లో నేను పోటీ చేస్తున్నట్లు తెలియలేదన్నారు. హంతకులు చట్టసభల్లో వెళ్ళొద్దని మాత్రమే పోటీ చేశానని.. అది జరగలేదు..ప్రజల కంటే పైన ఉన్నది దేవుడు.. హంతకుల ను పైన దేవుడు శిక్షిస్తాడన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
డైరెక్టర్ వారి కార్యాలయం, టెక్ట్స్ బుక్ ప్రెస్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్
**సంక్షిప్త టెండరు ప్రకటన**
Rc. నెం. 632/ET9/2024 తేది: 18-06-2024
తెలంగాణ ప్రభుత్వం డైరెక్టర్, టెక్ట్స్ బుక్ ప్రెస్, హైదరాబాద్ వారిచే సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తుంది. పని పేరు: 2024-2 సంవత్సరానికి కింది అంశాల పారవేయడం కోసం వార్షిక ఒప్పందాలు 1) ప్రెస్ కట్టింగ్ ప్రింటెడ్ వేస్ట్ స్క్రాప్ పేపర్ మరియు ప్యాకింగ్ బ్రౌన్ పేపర్ 2) మ్యాట్ పేపర్ 3) ఖాళీ రీల్ కోర్లు 4) ఖాళీ ఇంక్ బకెట్‌లు. టెండర్ షెడ్యూల్ విలువ: రూ. 5,000/- టెండర్ షెడ్యూల్ జారీ: 21-06-2024. టెండర్ షెడ్యూల్ అమ్మకం ఆఖరి తేది: 01-07-2024 మ॥ 4.00 గం॥లకు. టెండర్లు స్వీకరణ: 02-07-2024 మ॥ 2.00 గం॥లకు. టెండర్లు తెరచు తేది: 02-07-2024 మ॥ 3.00 గం॥లు. ఇతర వివరములు డైరెక్టర్ వారి కార్యాలయం, తెలంగాణ ప్రభుత్వం, టెక్ట్స్ బుక్ ప్రెస్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్ వారి వద్ద పొందవచ్చును.
DIPR.RO.No.125-DP/CL/Advt/1/2024-25 , Dt : 19-06-2024 సం/- సిహెచ్. రమణ కుమార్, డైరెక్టర్

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
కూకట్‌పల్లి సర్కిల్-24,
నిట్ నెం.05/GHMC/KPC-24/EE/2024-25, తేది: 19-06-2024
**పని పేరు:** అభివృద్ధి పనులు **అంచనా వ్యయం : 9.95 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 20-06-2024 ఉ॥ 11.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 27-06-2024 ఉ॥ 11.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ డి. గోవర్ధన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, కూకట్‌పల్లి సర్కిల్ - 24, సెల్: 9154299633. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూకట్‌పల్లి సర్కిల్-24, GHMC
DIPR.RO.No.848-PP/CL/Advt/1/2024-25 , Dt : 19-06-2024

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్ నగర్ సర్కిల్ - 7, ఛార్మినార్ జోన్,
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.06/EE-7(4B)/CRZ/GHMC/2024-25, తేది: 19-06-2024
**పని పేరు:** మెయింటెనెన్స్ వర్క్స్ క్ర.సంఖ్య 1 నుండి 4. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 74.65 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం :** 20-06-2024 ఉ॥ 10.30 గం॥లకు. 21-06-2024 ఉ॥ 10.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ జి. ఏకాంబరం, EE, (FAC), సంతోష్ నగర్ సర్కిల్-7, ఛార్మినార్ జోన్, మస్కటి గ్రౌండ్, దరబ్ జంగ్ కాలనీ, సంతోష్ నగర్, హైదరాబాద్, ఫోన్: 7673951166. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్‌నగర్ సర్కిల్ -7, ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.880-PP/CL/Advt/1/2024-25 , Dt : 19-06-2024

ప్రపంచంలో చాలా మంది తాము పెరిగిన ప్రదేశాన్ని విడిచిపెట్టి చదువు కోసం, మెరుగైన ఉద్యోగం కొరకు, మంచి భవిష్యత్తు కోసం తమ జీవితాలను పునర్నిర్మించుకోవడానికి వేరే దేశంలోనికి వెళ్తూ ఉంటారు. కాని కొంతమంది స్వదేశంలో వేధింపులు లేదా హానిభయం కారణంగా వారి ప్రాణ మాన రక్షణ కొరకు వేరేదేశం వెళ్ళే వ్యక్తులను శరణార్థులని అంటారు. సంఘర్షణ యుద్ధం, అణిచివేత, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు లాంటివి శరణార్థులుగా మారడానికి కారణాలుగా ఉంటాయి. వాతావరణ మార్పుల వల్ల ప్రభావితమైన పర్యావరణ శరణార్థులను తరచుగా వాతావరణ శరణార్థులు అంటారు. 1951లో రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలోని యుద్ధ సంబంధిత శరణార్థుల హక్కులను

## శరణార్థులను ఆదుకుందాం

పరిరక్షించేందుకు ఐక్యరాజ్యసమితి శరణార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. 1967లో ప్రకృతి విపత్తుల వలన కూడా మరో దేశానికి వెళ్ళిపోయిన వారిని కూడా శరణార్థులుగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. భూకంపాలు, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు కూడా ప్రజలను పారిపోయేలా చేస్తాయి. ఇటువంటి వారిని పర్యావరణ శరణార్థులనంటారు. లెనిన్, కార్ల్ మార్క్స్, సిగ్మండ్ ఫ్రాయిడ్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, జాకీచాన్ లాంటి వారు చాలా మంది ప్రముఖులు శరణార్థులే. 2023 సం.చివరి నాటికి ప్రపంచ శరణార్థుల సంఖ్య 4.34 కోట్లకు చేరుకుంది. ఇది గత యేడాది కంటే ఏడు శాతం ఎక్కువ. ఈ పెరుగుదలకు సూడాన్ మరియు ఉక్రెయిన్ దేశాలలో కొనసాగుతున్న సంఘర్షణలే కొంత కారణం. దశాబ్దం క్రితంతో పోలిస్తే శరణార్థుల సంఖ్య మూడు రెట్లు పెరిగారు. వీరిలో ఆఫ్ఘనిస్తాన్, సిరియా దేశాలకు చెందినవారు అధికంగా ఉన్నారు. 75 శాతం మంది శరణార్థులు తక్కువ మరియు మధ్య ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు. ప్రపంచంలోని శరణార్థుల్లో 85 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన వారే. అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి చాలా మంది శరణార్థులు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆశ్రయం పొందుతున్నారు. ఉదాహరణకు, ఆఫ్ఘనిస్తాన్లోని సంఘర్షణ నుండి శరణార్థులు తరచుగా పాకిస్తాన్, ఇరాన్ లేదా ఐరోపాకు వెళ్తున్నారు.రెఫ్యూజీ కన్వెన్షన్ 1951 నాటికి ప్రపంచవ్యాప్తంగా 21 లక్షల మంది శరణార్థులు ఉన్నారు. 1980సం.కి వీరి సంఖ్య ఒక కోటికి చేరింది. 1980లలో ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియాలో జరిగిన యుద్ధాల కారణంగా 1990 నాటికి ఈ సంఖ్య రెండు కోట్లకు పెరిగింది. తదుపరి రెండు దశాబ్దాలలో వీరి సంఖ్య స్థిరంగా ఉంది. అయితే 2001లో ఆఫ్ఘనిస్తాన్ మరియు 2003లో ఇరాక్పై యునైటెడ్ స్టేట్స్ దండయాత్ర , దక్షిణ సూడాన్ మరియు సిరియాలో అంతర్యుద్ధాల వలన 2021చివరి నాటికి శరణార్థుల సంఖ్య మూడు కోట్లకు మించిపోయింది. మొత్తం శరణార్థులలో 72 శాతం కేవలం ఐదు దేశాలకు చెందిన వారే. ఆఫ్ఘనిస్తాన్ (64 లక్షలు), సిరియా (64 లక్షలు), వెనిజులా (61 లక్షలు), ఉక్రెయిన్ (60 లక్షలు) మరియు పాలస్తీనాలు (60 లక్షలు) ఈ ఐదు దేశాలు. ప్రపంచ వ్యాప్తంగా శరణార్థులు ఇరాన్ (38 లక్షలు), టర్కీ (33 లక్షలు), కొలంబియా (29 లక్షలు), జర్మనీ (26 లక్షలు) మరియు పాకిస్తాన్ (20 లక్షలు) దేశాలలో ఎక్కువగా ఉన్నారు. గత దశాబ్దంలో టర్కీ మినహా ఈ ప్రధాన అతిధేయ దేశాలలో శరణార్థుల సంఖ్య పెరిగింది. ఇరాన్ మరియు పాకిస్తాన్లోని దాదాపు శరణార్థులందరూ ఆఫ్ఘన్లు కాగా, టర్కీలో ఎక్కువ మంది శరణార్థులు సిరియన్లు. చాలా మంది శరణార్థులు తమ దేశానికి సమీపంలోనే ఉన్నారు. 69 శాతం మంది వారి పొరుగు దేశాలలో ఆతిథ్యం పొందుతున్నారు. శరణార్థుల మూల దేశాలకు సరిహద్దు లేని ఏకైక ప్రధాన ఆతిథ్య దేశం జర్మనీ. 2023 సంవత్సరం చివరి నాటికి జర్మనీలో అత్యధిక మంది శరణార్థులు ఉక్రెయిన్ (11 లక్షలు), సిరియా (7,05,800), ఆఫ్ఘనిస్తాన్ (2,55,100) మరియు ఇరాక్ (146,500) దేశాలకు చెందినవారు. శరణార్థులు వారి దేశం నుండి పారిపోయేటప్పుడు మార్గమధ్యంలో అత్యాచారం, హింస, కిడ్నాప్, ఏకపక్ష నిర్బంధం, దోపిడీ మరియు మానవ అక్రమ రవాణా లాంటి అనేక ప్రమాదాలకు లోనవుతున్నారు. కొంత మంది మరణించారు కూడా. 2021 నుండి 2023 సం.ల మధ్య సహారా ఎడారిని దాటుతున్నప్పుడు 950 మంది మరణించారు. అయినప్పటికీ వాస్తవ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చు. అదే సమయంలో తరలింపులో ఉన్న 7,600 మంది మధ్యధరా సముద్రంలో తప్పిపోవడమో లేదా మరణించడమో జరిగింది. శరణార్థులు ప్రస్తుతం వారు ఉంటున్న దేశాలలో ఆర్థిక సమస్యలు, అన్ని రకాల వనరులు అందుబాటులో లేకపోవడం, ఉపాధి కొరకు అన్వేషణ, స్థానిక ప్రజల నుండి మద్దతు లేకపోవడం, సాంస్కృతిక విబేధాలు, ఒంటరితనం, చట్టాన్ని అమలు చేసే వారి నుండి వేధింపులు, సామాజిక స్థితిని కోల్పోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయ చట్టాలను అనుసరించి అన్ని దేశాలు వీరిని చేరదేయాలి. వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగా భావించకుండా వారు దేశస్తులతో సమానంగా సౌకర్యాలను కల్పించాలి. శరణార్థులు ఎదుర్కొంటున్న కష్టాలు, అమానవీయ పరిస్థితులు, వాటి వెనుక ఉన్న కారణాలు వలన వారిని ఆదరించాలి. వారి ఆరోగ్యం, పోషకాహారం, ఆశ్రయం,శక్తి, విద్యలపై దృష్టి పెట్టి వారికి బతుకుదెరువు చూపించాలి. స్థానిక ప్రజలు కలిగించే ఇబ్బందుల నుండి రక్షించాలి. మానవత్వంతో వ్యవహరించాలి.

# వాలంటీర్ల పరిస్థితి ఏంటి?

- వైసిపికి అనుకూలంగా పలువురు రాజీనామాలు
- వారిసేవలు వాడుకుని పదివేలిస్తామన్నా కూటమికి వ్యతిరేకంగా ప్రచారం
- తాజాగా కూటమి సర్కారు రాకతో లబోదిబోమంటున్న వాలంటీర్లు
- విధులలోకి తీసుకోవాలంటూ రోడ్లపై ధర్నాలు, అధికార పార్టీ నేతలకు వినతులు
- తమని మోసం చేసి రాజీనామాలు చేయించారంటూ ఆరోపణలు
- బెదిరించి రాజీనామాలు చేయించినవారిపై కేసులు పెట్టండంటున్న టిడిపి

జె. కామేశ్వర రావు
9949912714




2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అఖండ మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే గత ప్రభుత్వ హయాంలో నియమితులైనటువంటి గ్రామ వార్డు వాలంటీర్ల పరిస్థితి ఏంటి. గతంలో వాలంటీర్లు వైకాపాకు మద్దతుగా ఉన్నారని కూటమి ఎన్నోసార్లు విమర్శలు చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఈ ప్రభుత్వం లో వారి స్థానం ఏంటి అనే పలు అంశాలపై ఆసక్తి నెలకొంది.డిగ్రీలు చదివిన వారిని 5000 రూపాయల ఉద్యోగాలకు నియమించారని విమర్శలు చేశారు. వీరిని పర్మినెంట్ చేస్తామని వీరిని సచివాలయాలు కాకుండా గ్రామ వార్డు పంచాయతీలతో అనుసంధానం చేస్తామని గతంలో ప్రకటించడం జరిగింది. అదేవిధంగా వీరికి పదివేల రూపాయలు పారితోషం ఇవ్వనున్నట్లుగా కూడా ప్రకటించడం జరిగింది.వైకాపాకు అనుకూలంగా ఉన్నటువంటి వాలంటీర్ల ఇప్పటికే ఆ రాజకీయ పార్టీ వారు ముకుమ్మడి రాజీనామాలు చేయించిన విషయం తెలిసింది. అయితే రాజీనామాలు చేసి వెళ్లిపోయిన వారు పక్కన పెడితే మిగిలిన సుమారు రెండు లక్షల మంది వాలంటీర్ల ను ఏ విధంగా వినియోగించనున్నారు అనే దానిపైన సర్వత్రా చర్చ నడుస్తుంది. అయితే ఇప్పటికే గత ప్రభుత్వ నాయకులను అనుసరించి రాజీనామాలు సమర్పించినటువంటి వాలంటీర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ పారితోషకం పరంగా వాలంటీర్ల జీతం పదివేలకు పెంచడం మంచి పరిణామమే అయినప్పటికీ వాలంటీర్ల సంఖ్య తగ్గిస్తారన్న విషయంలో మరింత స్పష్టత రావాల్సి ఉంది. ప్రభుత్వం ఏర్పడ్డాక జూలై 1 లోపు పూర్తిస్థాయి నోటిఫికేషన్ వెలువడే అవకాశం కనిపిస్తుంది.ఇక ప్రజలకు సేవలు అందించేందుకు ఇన్ని వ్యవస్థలు ఉండగా వాలంటీర్ వ్యవస్థతో పనేంటి? అన్న ప్రశ్న తలెత్తగా... వాలంటీర్లు సేకరించిన డేటా, సంఘ విద్రోహ శక్తుల చేతుల్లోకి వెళ్తోంది" అని 11 నెలల క్రితం ఏలూరు సభలో పవన్ కల్యాణ్ అన్నారు కూడా. వాలంటీర్ వ్యవస్థపై మొదటి నుంచీ టిడిపి ,జనసేనలు విమర్శలు చేస్తూ వచ్చాయి. ఇంట్లో మగవాళ్లు లేనపుడు వాలంటీర్లు వెళ్లి ఒంటరి మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని చంద్రబాబు పదే పదే ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ఏపీలో 35 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని..అందులో 18 వేల మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ తెలీదని కేంద్ర నిఘా బృందాలు తనకు చెప్పాయని అన్నారు. వాలంటీర్లు ఇళ్లల్లో ఒంటరి మహిళల వివరాలను సంఘ వ్యతిరేక శక్తులకు అందించడం వల్లనే వారిని కిడ్నాప్ చేశారని తీవ్రమైన ఆరోపణ చేశారు పవన్. "వాలంటీర్లు ప్రజలకు అవసరమైన పనులు చేస్తే సమస్య ఉండదు. వాలంటీర్లు రాజకీయాలు చేయడం సరికాదు" అని చంద్రబాబు నాయుడు గత జులైలో అన్నారు. "వాలంటీర్లను పార్టీ కార్యకర్తల్లా రాజకీయ అవసరాలకు వాడుకోవటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. వాలంటీర్ల వ్యవస్థ రాజ్యాంగేతర శక్తిగా మారకూడదన్నది తెలుగుదేశం విధానం" అని గతేడాది జులైలో నారా లోకేష్ అన్నారు.వాలంటీర్ల వ్యవస్థపై టీడీపీ, జనసేన నాయకులు గతంలో చేసిన వ్యాఖ్యలివి. వాలంటీర్లు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం తీసుకుంటూ, వైసీపీ కోసం పని చేస్తున్నారని ఎన్నికలకు ముందు టీడీపీ, జనసేన నాయకులు ఆరోపించారు. కానీ, ఎన్నికల ఫలితాల తర్వాత కొందరు వైసీపీ నాయకులు చెప్పిన మాటలు ఇలా ఉన్నాయి. "ప్రభుత్వం దిగిపోడానికి వాలంటీర్లు ఒక కారణమే. వాలంటీర్ల కారణంగా నాయకులకు ప్రజలు దూరమయ్యారు" అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. "ప్రజలకు, పార్టీ నాయకులకు మధ్య వాలంటీర్లు వచ్చారు. దీంతో ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు దూరం కావాల్సి వచ్చింది" అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. "వాలంటీర్లను, ఐప్యాక్ టీమ్ను చూసుకుని జగన్ కూడా పార్టీలోని నాయకులు, కార్యకర్తలను దూరం చేసుకున్నారు. దాని ఫలితమే ఇప్పుడు ఎన్నికల్లో కనిపించింది" అని మరో మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు. వైసీపీ గెలుపు కోసం వాలంటీర్లు పని చేస్తున్నారని ఎన్నికలకు ముందు టీడీపీ ఆరోపిస్తే.. తమ ఓటమికి వాలంటీర్ల వ్యవస్థ కూడా ఒక కారణం కావొచ్చని ఫలితాలు వచ్చిన తర్వాత వైసీపీ నాయకులు అంటున్నారు. అసలు ఏం జరిగింది? నిజంగానే వాలంటీర్లు వైసీపీ ఓటమికి కారణమయ్యారా? బలమవుతుందని వైసీపీ ప్రభుత్వం సృష్టించిన వ్యవస్థ, ఆ ప్రభుత్వానికి అధికారం లేకుండా చేసిందా? వాలంటీర్ వ్యవస్థ తమ ఓటమికి కారణమని వైసీపీ ఎందుకు భావిస్తోంది? ప్రస్తుత ప్రభుత్వం ఈ వాలంటీర్ల వ్యవస్థను ఏం చేస్తుంది? వాలంటీర్ వ్యవస్థ ప్రారంభం నుంచి ఇప్పటివరకు..వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి దానిపై చాలా విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రభుత్వం మారిన సమయంలోనూ వారి ప్రస్తావన వస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లెక్కల ప్రకారం, రాష్ట్రంలోని మొత్తం వాలంటీర్ల సంఖ్య సుమారు 2.66 లక్షలు. వైసీపీ ప్రభుత్వం 2019 ఆగస్టులో నెలకు రూ. 5 వేల గౌరవ వేతనంతో వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించింది. వార్తాపత్రికల కోసం వారికి నెలకు మరో రూ. 200 ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇది సేవాభావంతో చేయాల్సిన పనే కానీ, ప్రభుత్వ ఉద్యోగం కాదని అప్పుడే స్పష్టంగా చెప్పింది.ఏటా కొందరు వాలంటీర్లకు రూ.10 వేల చొప్పున వివిధ అవార్డుల పేరుతో ప్రభుత్వం చెల్లింపులు చేసింది. సామాజిక పెన్షన్లు, ప్రభుత్వ పథకాల ప్రచారం, రేషన్ సరుకుల సమాచారం ఇవ్వడం.. ఇలాంటి పనులు వాలంటీర్లు చేసేవారు. నిబంధనల కారణంగా 2024 ఏపీ ఎన్నికలకు ముందు పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను ఈసీ అనుమతించలేదు. అదే సమయంలో కొందరు వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం, ఆ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అటువంటివారిని ప్రభుత్వం విధుల నుంచి తొలగించింది. ఎన్నికల సమయంలో వైసిపి అభ్యర్థుల తరఫున ప్రచారం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 1,08,273 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. వైసిపి అధికారంలోకి రాకపోవడంతో వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగియడంతో నుంచి మళ్లీ వాలంటీర్లు విధుల్లో చేరే అవకాశం ఉంటుంది. అయితే, ఇప్పుడు ప్రభుత్వం మారడంతో దీనిపై ఇంకా ఒక నిర్ణయానికి రావాల్సి ఉంది. కానీ రాజీనామా చేసినవారికి తిరిగి ఉద్యోగం రాకపోవచ్చు అనే అవకాశం ఉంది.వైసీపీ నాయకుల మాట నిజమే: వాలంటీర్లువాలంటీర్లు నిజంగానే పార్టీ కోసం ప్రచారం చేశారా అనే అంశంపై బీబీసీ కొందరు వాలంటీర్లతో మాట్లాడింది. "నేను వైసీపీ పార్టీపై అభిమానంతో వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ ప్రచారంలో పాల్గొన్నాను. వాలంటీరుగా నా పరిధిలో 50 కుటుంబాల వారు నాకు బాగా తెలిసినవారే. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వైసీపీ పథకాలు, చేసిన పనుల గురించి వివరించి వైసీపీకే ఓటు వేయాలని కోరాను" అని బీబీసీతో విశాఖపట్నం 79వ వార్డులో వాలంటీరుగా పని చేసిన ఎస్. కార్తీక్ చెప్పారు. "వాలంటీర్లుగా చేరిన తర్వాత ఊర్లో జరిగే పండుగలకు, ఏదైనా మీటింగులకు వైసీపీ నాయకులు రావడమే కానీ, మిగతాదంతా మేమే చూసుకునేవాళ్లం. మా వార్డు వాళ్లు ఏ సమస్య అయినా మాతోనే చెప్పుకునేవారు. మీరు రావడం వల్ల మా పని తగ్గిందని వైసీసీ నాయకులు కూడా అనేవారు. మాకు సంతోషంగా ఉండేది" అని కార్తీక్ చెప్పారు. విజయనగరం జిల్లా వాలంటీరు ఈ విషయంపై మరింత స్పష్టంగా మాట్లాడారు. "మాకు ఓటేయించండి అని వైసీపీ నాయకులు చెప్పేవారు. నేను ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వైసీపీకి ఓట్లు వేయమని కొందరిని అడిగాను. మా వల్ల నాయకులకు, ప్రజలకు కనెక్షన్ కట్ అయ్యిందనే మాట వాస్తవమే. అన్ని పనులూ మేమే చేసేవాళ్లం. దీంతో నాయకుల వద్దకు ప్రజలు వెళ్లాల్సిన అవసరమే లేకుండా పోయింది" అని విజయనగరం జిల్లా రేగిడి మండలం ఉంగలాడ గ్రామ వాలంటీరు కృష్ణమూర్తి నాయుడు బీబీసీతో చెప్పారు. 'మేం వైసీపీ కోసం పని చేయలేదు'అయితే, వైసీపీ కోసం తాము పని చేయలేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో తమ వంతు సాయం చేశామని మరికొందరు వాలంటీర్లు చెప్పారు. వైసీపీ కోసం పని చేయాలని తనను ఎవరూ అడగలేదని, తాను కూడా వైసీపీ కోసం ప్రచారం చేయలేదని శ్రీకాకుళం టౌన్లో వాలంటీర్గా పని చేస్తున్న బి. ప్రియాంక బీబీసీతో చెప్పారు. "వాలంటీర్ వ్యవస్థ ఏర్పడిన దగ్గర నుంచి ప్రభుత్వమే ప్రజల ఇంటికి వెళ్లినట్లయింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఆ తర్వాత వాలంటీర్లు తప్ప ప్రజలకు ప్రభుత్వంలోని మిగతావారితో సంబంధం లేకుండా పోయింది. వాలంటీర్లు అంత బలంగా తయారయ్యారు""వాలంటీర్లను వైసీపీ ఎన్నికల సమయంలో ఉపయోగించుకోవాలని భావించింది. అందుకే వారిని ప్రభుత్వంలో కలపకుండా, ఎన్నికల సమయంలో టెక్నికల్గా ఇబ్బందులు రాకుండా చూసుకుంది. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా చేయాలని డిమాండ్లు వచ్చినా కూడా వైసీపీ పట్టించుకోకుండా వాలంటీర్లుగానే కొనసాగించింది" అని చెప్పారు. "ఎన్నికల కోడ్ కారణంగా ఎన్నికల సమయానికి వాలంటీర్లు ప్రజలకు దూరమయ్యారు. నిజానికి వాలంటీర్లలో 80 శాతం వైసీపీ మనుషులే ఉన్నారు. వాలంటీర్లుగా రాజీనామాలు చేసినవారు కూడా వైసీపీకే ఓటు వేయమని కోరుతారు. వాలంటీరుగానే కాకుండా ఊరిలో మనిషిగా కూడా వాళ్లు ప్రచారం చేసే ఉంటారు. అయితే ఒక పార్టీ మనిషిగా కాకుండా కేవలం వాలంటీరు రూపంలో ఎన్నికల్లో ఓటు అడగడంతో ప్రజలు పట్టించుకోలేదని అనుకోవచ్చు. ఇలా వాలంటీర్ల కారణంగా వైసీపీకి దెబ్బతగిలిందనేది వాస్తవం" "అప్పటివరకు అన్నీ చూసుకున్న వాలంటీర్లను ఎన్నికల సంఘం పక్కన పెట్టడంతో, వాలంటీరుకు నిత్యం టచ్లో ఉన్న లబ్ధిదారులను పార్టీ గుర్తించలేకపోయింది. లబ్ధిదారులను గుర్తించి, వారికి తమ ప్రభుత్వం చేసిన మేలును వివరించేందుకు వైసీపీ నాయకులకు తగిన సమయం చిక్కలేదు. వివరాలు తెలుసుకునే సరికే పుణ్యకాలం గడిచిపోయింది" అని విశాఖ జిల్లా ఉత్తర నియోజకవర్గం నుంచి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన కేకే రాజు అన్నారు. "వాలంటీర్లు ప్రజలకు చేరువయ్యారు. కానీ, నాయకులు దూరమయ్యారు. ఇది పార్టీకి నష్టం చేసింది" అని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థను ఏం చేస్తారు? తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లను తొలగించబోమని ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాలంటీర్ల గౌరవ వేతనాన్ని రూ. 5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని కూడా చెప్పారు. మొత్తం 2.66 లక్షల మంది వాలంటీర్లలో ప్రస్తుతం రాష్ట్రంలో రాజీనామా చేయకుండా ఉన్న వాలంటీర్ల సంఖ్య సుమారు లక్షా 8 వేలు. కొత్త ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని వాలంటీర్లు ఎదురు చూస్తున్నారు. అలాగే రాజీనామాలు చేసిన వారిని తీసుకుంటుందా, లేదా అనేది కూడా తేలాల్సి ఉంది. కొత్త ప్రభుత్వం నుంచి త్వరలో వాలంటీర్లపై స్పష్టమైన నిర్ణయం వస్తుందని ఎదురు చూస్తున్నట్లు విజయనగరం జిల్లా చీపురపల్లిలో పని చేస్తున్న వాలంటీర్ ఆర్. రామారావు చెప్పారు. టీడీపీ ప్రభుత్వం వాలంటీర్లకు రూ. 10 వేలు జీతం ఇస్తామని హామీ ఇచ్చిందని, దానిని నిలబెట్టుకుంటుందో లేదో చూడాలని అన్నారు. వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలోనే మాట ఇచ్చారని టీడీపీ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ చెప్పారు. వాలంటీర్లలో చదువుకున్న ప్రతీ ఒక్కరి నైపుణ్యాలు పెంచి వారికి ఉద్యోగాలు కూడా ఇప్పిస్తామని చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండారు అన్నారు. వాలంటీర్ వ్యవస్థపై కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం నుంచి ప్రకటన రావాల్సి ఉంది.

# గవర్నర్ గిరీలపై దృష్టి సారించిన దేశం నేతలు

- గత ఎన్నికలలో టిక్కెట్లు, పదవులు దక్కని సీనియర్లు
- ఎన్డీఏ సర్కార్ ఏర్పడటంతో పదవులపై కన్ను
- టీడీపీ మద్దతు అత్యంత కీలకం కావటంతో రెండు గవర్నర్ పదవులకు చాన్స్
- సీనియారిటీకి తగిన విధంగా కీలకమైన పదవి ఇవ్వాలని చంద్రబాబు యోచన
- ప్రధానంగా వినిపిస్తున్న యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతి రాజు పేర్లు

బి. వెంకటరమణ
94407 40015



ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్న టిడిపి సీనియర్లు ఎన్డీఏ కోటాలో గవర్నర్ పదవులవైపు ఆశగా చూస్తున్నారు. గడచిన ఐదు సంవత్సరాలుగా టీడీపీ నేతలు పదవులు లేక అల్లాడిపోయారు. ఇప్పుడు కేంద్రంలో కూడా టీడీపీ మద్దతుతోనే ఎన్డీఏ సర్కార్ ఏర్పడటంతో పదవులపై కన్నేశారు. ముఖ్యంగా టీడీపీలోని ఇద్దరు సీనియర్లు గవర్నర్ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఒక్కరికే పదవి వస్తుందనే టాక్ నడుస్తోంది.తెలుగుదేశం పార్టీలో గవర్నర్ పదవులపై జోరుగా చర్చ సాగుతోంది. సీనియర్ నాయకుల్లో ఒకరికి గవర్నర్ పదవి వస్తుందంటూ పార్టీలో చర్చ జరుగుతోంది. ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉండటంతో పార్టీలోని సీనియర్ నాయకులు కీలక పదవులను ఆశిస్తున్నారు. ముఖ్యంగా కొందరు సీనియర్లు గవర్నర్ పదవిపైనే ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతి రాజు గవర్నర్ పదవిని ఆశిస్తున్నట్లు టిడిపిలో ఊహాగానాలు నడుస్తున్నాయి. ఇప్పటికే ఈ ఇద్దరు సీనియర్లు ప్రత్యక్ష రాజకీయాలకి దూరమై తమ వారసులను అసెంబ్లీ ఎన్నికల్లో రంగంలోకి దించి విజయం సాధించారు.చంద్రబాబు టిడిపి పగ్గాలు చేపట్టిన నాటి నుంచి కూడా ఈ ఇద్దరూ ఆయనకు అత్యంత సన్నిహితులుగా కొనసాగుతున్నారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన యనమల రామకృష్ణుడు 1983లో టీడీపీ ఏర్పడినపుడు రాజకీయాల్లోకి వచ్చి 2004 వరకు వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టీడీపీ పాలనలో కీలకమైన మంత్రి పదవులతో పాటు అసెంబ్లీ స్పీకర్ పదవి కూడా నిర్వహించారు. యనమల రామకృష్ణుడు స్పీకర్గా ఉన్నపుడే 1995 టిడిపి సంక్షోభం ఏర్పడింది. ఆనాడు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వైపు కాకుండా తిరుగుబాటు చేసిన చంద్రబాబు వైపు నిలిచి ఆయన ముఖ్యమంత్రి కావడానికి దోహదపడ్డారు. అప్పటినుంచి చంద్రబాబుకి దగ్గరయ్యారు.2009లో తొలిసారి ఓటమి చవి చూసిన యనమల రామకృష్ణుడు అప్పటినుంచి ప్రత్యక్ష రాజకీయాలకు దూరం అయ్యారు. 2014లో ఎమ్మెల్సీగా ఎన్నికై మళ్లీ చంద్రబాబు క్యాబినెట్ లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలోనే ఆయన రాజ్యసభ కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికలలో తుని నియోజకవర్గంలో గతంలో రెండు సార్లు పోటీ చేసిన ఓడిన తన సోదరుడు యనమల కృష్ణుడు బదులు తన కూతురు దివ్యను రంగంలోకి దించి గెలిపించుకున్నారు.టిడిపి అధికారంలోకి రావడంతో యనమలకి మళ్లీ క్యాబినెట్ లో కీలక పదవి లభిస్తుందని టిడిపి వర్గాలు భావించాయి. అయితే యనమల సీనియారిటీకి తగిన విధంగా కీలకమైన పదవి ఇవ్వడానికే చంద్రబాబు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే యనమలను ఏదో ఒక రాష్ట్రానికి గవర్నర్ గా పంపాలని చంద్రబాబు ఆలోచిస్తున్నట్లు టిడిపిలో చర్చ జరుగుతోంది. ఎన్డీఏలో టిడిపి అత్యంత కీలకమైన పార్టీ కావడంతో ఒక గవర్నర్ పదవి తీసుకోవాలని టిడిపి భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. యనమల కూడా గవర్నర్ పదవిపై ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉత్తరాంధ్రలో చంద్రబాబుకి అత్యంత సన్నిహితులైన అశోక్ గజపతి రాజు కూడా గవర్నర్ పదవి ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అశోక్ గజపతి రాజు 1978లో తొలిసారి జనతాపార్టీ అభ్యర్థిగా విజయనగరం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి వరుసగా ఆరుసార్లు గెలుపొందారు. ఎన్టీఆర్, చంద్రబాబు క్యాబినెట్లో కీలక పదవులు అనుభవించారు. 2014 లో విజయనగరం నుంచే పార్లమెంట్కు ఎన్నికై మోదీ తొలి ప్రభుత్వంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు.ఈ సారి కూడా ఆయన పోటీ చేయకుండా తన కుమార్తె ఆదితి గజపతిరాజుని రంగంలోకి దింపి గెలిపించుకున్నారు.అటు యనమల%ౌ%ఇటు అశోక్ గజపతిరాజులలో ఒకరికి గవర్నర్ పదవి ఖాయమని టిడిపి నేతలు భావిస్తున్నారు. ఒకవేళ అశోక్ గజపతిరాజుకి గవర్నర్ అవకాశం రాకపోతే రాజ్యసభకైనా పంపవచ్చని ప్రచారం జరుగుతోంది. సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రధాని మోదీ వద్ద టిడిపికి ఒక గవర్నర్ పదవి ఇవ్వాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. కేంద్రంలో టిడిపికి రెండు మంత్రి పదవులు దక్కాయి.ఉత్తరాంధ్రకి చెందిన రామ్మోహననాయుడికి పౌరవిమానయాన శాఖ మంత్రిగా క్యాబినెట్ పదవి దక్కింది. తొలిసారి రాజకీయాలలోకి అడుగుపెట్టి గుంటూరు ఎంపిగా గెలుపొందిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కి కూడా సహాయ మంత్రి పదవి లబించింది. మోదీ క్యాబినెట్ విస్తరణలో మరో సహాయమంత్రి పదవి వస్తుందని టిడిపి అంచనా వేస్తోంది. అదేవిధంగా సీనియర్ల కోరిక తీరేవిధంగా గవర్నర్ పదవి కోసం కూడా చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# పిడుగుల నుండి రక్షించుకోవడం ఎలా..?

వర్షాకాలం వచ్చేసింది. ఈ కాలంలో పిడుగులు పడే అవకాశాలు ఎక్కువ. ఆకాశంలో మేఘాలలో మెరుపులు ఏర్పడతాయి. కాని వీటిలో కొన్ని మాత్రమే భూమిని తాకుతాయి. ఇలా భూమిని తాకిన మెరుపులే పిడుగుకు కారణమవుతాయి. నీలి రంగు మెరుపులు చాలా ప్రమాదం.

**పిడుగు ఎలా ఏర్పడుతుంది:**ఇరవైఐదు వేల అడుగుల ఎత్తున ఉన్న మేఘాలకు పైనుంచి సూర్యరశ్మి అధికంగా తాకినపుడు తక్కువ బరువున్న ధనావేశిత మేఘాలు పైకి వెళ్లి అధిక బరువుండే రుణావేశిత మేఘాలు కిందకి వస్తాయి. ఈ రెండింటి మధ్య దూరం ఎక్కువైనప్పుడు ధనావేశం కొరకు గాలి ద్వారా భూమి వైపు రునావేశ మేఘాలు %ఝు%వచ్చే క్రమంలో శక్తి వంతమైన విద్యుత్ఘాతం ఏర్పడుతుంది. దీనినే పిడుగు అని పిలుస్తారు.క్యుములోనింబస్ మేఘాలు ఎక్కువ పిడుగులను కల్గిస్తాయి. పిడుగు దాదాపు ముప్పై కోట్ల ఓల్టుల విద్యుత్ ను కలిగి ఉంటుంది. ఇంటికి వాడే విద్యుత్ కేవలం 230 ఓల్టులతో పోలిస్తే ఇది ఎంత ప్రమాదకరమో ఊహించవచ్చు. కొండప్రాంతాలలో రాత్రి మరియు తెల్లవారు ఝామున, మైదానాలలో పగటి పూట, ఎండాకాలంలో సముద్రతీర ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రత కారణంగా ఎక్కువగా పిడుగులు పడతాయని అమెరికాకి చెందిన నాసా తెలిపింది.

**అపార నష్టం కలుగుతుంది:**పిడుగులు మనుషుల, పశువుల మరణంతో పాటు ఆస్తి నష్టాన్ని కలిగిస్తాయి. ఎత్తుగా ఉండే చెట్లు, టవర్లు, నీరు అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువగా పడతాయి. యేటా ప్రపంచంలో సుమారు ఇరవై ఐదు వేల మంది పిడుగు పాటుకు బలవుతున్నారు. ఇక మన దేశంలో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్ట్ ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించిన మొత్తం 8060 మరణాలలో పిడుగుల కారణంగానే 35.8 శాతం అంటే 2887 మంది చనిపోయారని నివేదించింది. దేశవ్యాప్తంగా వీటి వల్ల యేటా 2000 మంది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మొత్తం మరణాల రేటు సంవత్సరానికి ఒక కోటికి 25 మంది అని తెలిపింది. లైట్నింగ్ రెసిలెంట్ ఇండియా క్యాంపెయిన్ 2023 నివేదిక ప్రకారం వీటి సంఖ్య 2019 సం. నుండి 2023సం. మధ్యలో 53 శాతం పెరిగాయి. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, ఛత్తీస్గఢ్, ఒడిశా,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో 300 శాతం పెరిగాయని తెలిపింది. మహారాష్ట్రలో పిడుగుల మరణాలలో పెరుగుదల కనిపించింది. పిడుగులు పడడంలో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో, తరువాత రెండు, మూడు స్థానాలలో ఛత్తీస్ఘడ్, మహారాష్ట్రలు ఉన్నాయి. పిడుగు పాటు చావులలో 66 శాతం పురుషులు , 34 శాతం స్త్రీలు ఉన్నారు. వీరిలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల శాతం వరుసగా నాలుగు మరియు తొంభై ఆరు శాతంగా ఉంది. మన దేశంలో వర్షాకాలంలో 47.2 % , వేసవి కాలంలో 41.5 %, తరువాత కాలంలో 7.7 % పిడుగులు ఏర్పడుతున్నాయి.

**పిడుగుపాటుకు ఎక్కువ బలయ్యేవారు:** రైతులు, వ్యవసాయ కూలీలు, వారితో తోడుగా వెళ్ళే పిల్లలు, ఆరుబయట పనిచేసే వారు, నీటి గొట్టాలు బిగించే వారు, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసేవారు, వాహన దారులు, పాదాచారులు ఎక్కువగా గురవుతున్నారు. పిడుగుకి గురైన పది మందిలో తొమ్మిది మంది బ్రతికి బయట పడుతున్నారు. కాని వీరిలో జ్ఞాపకశక్తి లోపించడం, తలతిరగడం, తిమ్మిర్లు వంటి లక్షణాలు జీవితాంతం ఉంటాయి. పిడుగు శబ్ధం మెదడులోని న్యూరాన్లను బలహీన పరిచి శాశ్వత చెవుడును కల్గిస్తుంది. దీని అధికకాంతికి అంధత్వం రావచ్చు.

**పిడుగుకు కారణాలు:**పిడుగులు ఎక్కువగా పడడానికి కారణం కాలుష్యం, భూతాపం, అటవీ నిర్మూలన, పర్యావరణ క్షీణత మరియు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత పెరగడం లాంటివని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ప్రపంచ సగటు గాలి ఉష్ణోగ్రతలో ప్రతీ డిగ్రీ పెరుగుదలకు పన్నెండు శాతం అధికంగా పిడుగులు పడే అవకాశం ఉందని కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు నివేదించారు.

**పిడుగు లేని మెరుపులు మంచివే:**మెరుపు నుండి వచ్చే వేడివలన గాలిలోని నైట్రోజన్ ఆక్సిజన్తో కలసి నైట్రేట్లు, ఇతర సమ్మేళనాలు ఏర్పడి ఇవి వర్షంలో కరిగి భూమిలోకి చేరి మొక్కలు పెరగడానికి సహాయపడతాయు.

**ముందు జాగ్రత్తలు:** కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ మార్గదర్శకాల ప్రకారం మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్ళగూడదు. పొలాల్లో ఉన్న వారు దగ్గరలో ఉన్న భవనానికి చేరుకోవాలి. చెరువులు, నదులుకు దూరంగా ఉండాలి. చెట్లు కింద ఉండరాదు. కొండలు మీద ఉంటే త్వరగా దిగువకు వచ్చేయాలి. ఎత్తైన టవర్లు, విద్యుత్ స్తంభాలుకు దూరంగా ఉండాలి. నదులు, చెరువులలో ఈతకొట్టడం,స్నానం చేయగూడదు. క్రేన్లు, ట్రాక్టర్లుతో చేసేపనులు ఆపాలి. మోటారు సైకిళ్లు మీద ప్రయాణం చెయ్యకూడదు. సెల్ ఫోన్లులో మాట్లాడకూడదు. బయట ఉన్నప్పుడు నేలమీద నిల్చొని ఉండక కాలివేళ్ళమీద బంతిలా కిందకు వంగి చేతులను చెవులపై ఉంచి నేలపై పరుండాలి. ఇక ఇంట్లో ఉన్నవారు కూడా బాల్కనీలో ఉండకూడదు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను వాడగూడదు. నీటి గొట్టాలను ముట్టకుండా నీటికి దూరంగా ఉండాలి. అన్ని ఎలక్ట్రానిక్ పరికరాలను ప్లగ్ ఆఫ్ చేయాలి. లేదంటే పాడయ్యే అవకాశాలు ఎక్కువ. పెద్ద పెద్ద భవనాలకు పై భాగంలో లైట్నింగ్ కండక్టర్లను ఏర్పాటు చేసుకోవాలి. పిడుగులను ఆపలేకపోయినా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించగలము. విపత్తు నిర్వహణ శాఖ 30 నుండి 40 నిమిషాల ముందే పిడుగు పడబోయే ప్రాంతాన్ని గుర్తించి అక్కడ ఉన్న ప్రజల ఫోన్లకు ఎస్ఎంఎస్ లు పంపి అప్రమత్తం చేస్తున్నారు. అలాగే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ మొబైల్ ఫోన్ యాప్ దామిని ని ప్రవేశపెట్టారు. ఇది ఫోన్ చుట్టూ కనీసం 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగుల సమాచారాన్ని తెలుపుతుంది. వీటిని పాటించాలి.

**విపత్తుగా ప్రకటించాలి:** కేంద్రం పిడుగులను విపత్తుగా పరిగణించదు. అందువలన పిడుగువలన మృత్యువాత పడే వారికి తగినంత ఆర్థిక సహాయం అందడం లేదు. పిడుగుపాటును కూడా విపత్తుగా పరిగణించాలని చాలా రాష్ట్రాలు కేంద్రాన్ని కోరుతున్నాయి.

జనక మోహన రావు దుంగ
8247045230

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఉన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి రాకుండా చూసుకోవాలని, వ్యాధి వచ్చిన వారికి, నిర్ధారణ జరిగిన వారికి, కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలో వైద్య సిబ్బంది డాక్టర్లు అవగాహన కార్యక్రమాలు, రోగనిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ అభయహస్తం రైతుల పాలిట భస్మాసుర హస్తంగా మారిందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి. రైతుల విషయంలో రాష్ట్ర సర్కారు తీరుపై మండిపడ్డారు. రైతు బిడ్డను అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి కి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా సాయం అందించాలని తెలియదా లేకుంటే కుంటి సాకులతో దాటవేసే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు.ఎండాకాలం పంట సాగుకు ఇవ్వలేదు, ఇప్పుడు వానాకాలం పంట సాగుకు కూడా సాయం ఇవ్వకపోతే రైతులు సాగు ముందుకు ఎలా సాగుతుందని అడిగారు.ఇప్పటికే వానాకాలం పంటల సాగు మొదలయి నెల అవుతోందని పెట్టుబడి కోసం అన్నదాతలు అవస్థలు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు,ఈ నెలాఖరులోగా ఎలాంటి కండిషన్స్, కట్ ఆఫ్స్ పెట్టకుండా రైతులందరికీ సాయం అందించాలని డిమాండ్ చేశారు.

## అగ్ని కీలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు..

# జ్ఞానం కాదు



- బిహార్లో నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన మోడీ
- నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం
- విశ్వవిద్యాలయాలు మన విజ్ఞానానికి ప్రతీకలంటూ ప్రధాని ప్రశంసలు
- కశ్మీర్‌లో మోడీ యోగా.. 7వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు!
- అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు భారీ కార్యక్రమం

పట్నా: బిహార్లోని రాజ్గిర్లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర వి.అర్లేకర్, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం అని పేర్కొన్నారు. పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించిందని కొనియాడారు. ఈ కొత్త క్యాంపస్ భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోందన్నారు. అగ్ని కీలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు కాని జ్ఞానం కాదని వివరించారు.

ఐదో శతాబ్దంలో స్థాపించిన పురాతన నలంద విశ్వవిద్యాలయానికి అప్పట్లో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకొనేవారు. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. నలంద విశ్వవిద్యాలయం 800 సంవత్సరాల పాటు తన సేవలు అందించింది. 12వ శతాబ్దంలో దేశంలోకి వచ్చిన ఆఫ్ఘన్లు ఈ విశ్వవిద్యాలయాన్ని కూల్చివేశారు. అందులోని పుస్తకాలు, మాన్యుస్క్రిప్టను తగులబెట్టారు. ఈ ప్రాంతాన్ని 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపద గా ప్రకటించింది.

మరోవైపు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్లో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొననున్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ యోగా చేయనుండగా.. ఆ కార్యక్రమంలో దాదాపు ఏడు వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా.. యోగా డే సందర్భంగా మోదీ కశ్మీర్ లోయకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

కశ్మీర్ ప్రజలతో మోదీకి మంచి అనుబంధం ఉంది. అందుకే ఆయన ఇక్కడికి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మోదీ రాక మాకెంతో గర్వకారణం. ఆ రోజు జరగబోయే కార్యక్రమంలో ఆయనతో పాటు 7 వేల మందికి పైగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని మనోజ్ సిన్హా పేర్కొన్నారు.

గత పదేళ్లలో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై యోగా ఎంతో గుర్తింపు పొందింది. ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల్లో 23.5 కోట్ల మందికి పైగా పాల్గొన్నారు. ఏటా యోగా చేసే వారి సంఖ్య పెరగడం హర్షణీయం. ఒత్తిడి లేని ప్రశాంతమైన జీవితం కోసం ప్రజలు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు అని జమ్మూకశ్మీర్ ఎల్జీ వెల్లడించారు. కాగా.. జమ్మూకశ్మీర్లో ఇటీవల వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకు గురిస్తోంది. దీంతో ఈ నెల 29న ప్రారంభం కానున్న అమర్నాథ్ యాత్ర కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సిన్హా పేర్కొన్నారు.

## సునాక్ నోట స్వదేశీ మాట

- స్థానిక ఆహార పదార్థాలనే కొనుగోలు చేయాలని బ్రిటన్ ప్రధాని పిలుపు
- సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారిన తీరు



బ్రిటన్ : యూకేలో ఎన్నికల సమయం దగ్గరపడుతోన్న వేళ.. ప్రచారం ఊపందుకోంది. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్పై విమర్శలు ఎక్కువవుతున్నాయి. తాజాగా స్వదేశీ ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. విదేశీ కూరగాయలు, పండ్లపై ఆధారపడటాన్ని ఎలా తగ్గించుకోవాలో సూచించిన ఆయన.. స్థానిక ఉత్పత్తులకు అండగా నిలవాలన్నారు. దేశ ప్రజలు బ్రిటిష్ ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని సునాక్ పిలువునివ్వడంపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్ మొదలయ్యాయి.మనం విదేశీ ఆహారం మీద ఆధారపడకూడదు. బ్రిటిష్వి కొనండి అని ఎక్స్ ఖాతాలో రిషి సునాక్ పేర్కొన్నారు. ఈ పోస్టుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు ఆయన వ్యాఖ్యలకు మద్దతు తెలుపుతుండగా.. మరికొందరు మాత్రం అది అసాధ్యమంటూ కొట్టిపారేశారు. దేశం వ్యవసాయ సంక్షోభం ఎదుర్కొంటున్న వేళ.. స్థానిక వస్తువులను కొనుగోలు చేయడం ఎంతో కష్టమని చెబుతున్నారు. బ్రిటిష్ వ్యవసాయం సంక్షోభంలో ఉందని మీ ప్రభుత్వమే పేర్కొంది. దిగుమతులను అనుమతించి స్థానిక ఆహార పదార్థాలను పాడు చేశారంటూ ఓ మహిళా యూజర్ మండిపడ్డారు. సూపర్ మార్కెట్లలో ర్యాక్లన్నీ ఖాళీగా ఎందుకు కనిపిస్తున్నాయని.. అవసరమైన ఆహార పదార్థాలను పండించుకోలేక పోతున్నామని మరో యూజర్ ప్రశ్నించాడు. బ్రెగ్జిట్ వల్ల ఇటువంటి సమస్యలు పరిష్కారమవుతాయని అప్పట్లో చెప్పారని.. ప్రస్తుత పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో స్వదేశీ విధానాన్ని గుర్తు చేసిన కొందరు.. సునాక్ కూడా అదే బాటలో వెళ్తున్నట్లు కనిపిస్తోందని కామెంట్లు విసురుతున్నారు. జులై 4న అక్కడ సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న వేళ సొంత పార్టీతోపాటు విపక్షం నుంచి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు.

## అవినీతి చేసిన వారిని వదలం



తెలంగాణ బ్యూరోప్రతినిది: కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరిపామని, నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అదే విధంగా నగరంలో నిర్మించిన పలు జంక్షన్లకు కావాలనే అంచనాలు పెంచి అవినీతికి పాల్పడ్డారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్లో వివిధ శాఖలపై బుధవారం పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పనుల్లో పారదర్శకత పాటించకపోతే కాంటాక్టర్లను వదిలిపెట్టేదిలేదని హెచ్చరించారు. త్వరలోనే కరీంనగర్ స్మార్ట్ సిటీ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోబోతున్నామని మంత్రి తెలిపారు. గతంలో జరిగిన పనులపై ఫిర్యాదులు ఉన్నాయని వీటన్నింటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు

## దాడి చేస్తే ధీటుగా స్పందిస్తాం!

- పరస్పర సహాయం చేసుకుంటామని పుతిన్-కిమ్
- మాది సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అని వెల్లడి



సియోల్: ఉత్తర కొరియా పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ .. ఆ దేశ నియంత కిమ్తో పలు ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. పాశ్చాత్య దేశాల నుంచి తమ రెండు దేశాల్లో ఎవరిపై దాడి జరిగినా పరస్పర సహాయం చేసుకుంటామని స్పష్టం చేశారు. అయితే, ఏ తరహా సహాయం ఉంటుందనే విషయం స్పష్టంగా వెల్లడించనప్పటికీ.. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అని మాత్రమే పేర్కొన్నారు.ఉక్రెయిన్పై దీర్ఘకాలంగా యుద్ధం చేస్తోన్న రష్యాకు.. ఉత్తర కొరియా ఆయుధ సామగ్రిని అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇదే విషయంపై మాట్లాడిన పుతిన్.. ఉత్తర కొరియాతో సైనిక-సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేసుకునే అంశాన్ని తోసిపుచ్చలేమన్నారు. భద్రత, అంతర్జాతీయ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ఈ ఒప్పందం శాంతిపూర్వక, రక్షణాత్మక రీతిలో ఉందని కిమ్ జోంగ్ ఉన్ పేర్కొన్నట్లు రష్యా వార్తా సంస్థ వెల్లడించింది. కొత్త బహుళధ్రువ ప్రపంచాన్ని స్థాపించడంలో ఇది చోదక శక్తిగా మారుతుందనడంలో సందేహం లేదని కిమ్ చెప్పినట్లు పేర్కొంది. వీటితోపాటు ఆరోగ్యం, వైద్య విద్య, సైన్స్ విభాగాల్లో ఇరు దేశాలు సహకారం అందించుకునేందుకు వీలుగా పలు ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపింది.

ఓవైపు ఉక్రెయిన్తో రష్యా యుద్ధం, మరోవైపు కొరియా సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ పుతిన్, కిమ్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాకుండా 24ఏళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో పుతిన్ పర్యటించడం గమనార్హం. ఇలా రెండున్నర దశాబ్దాల్లో తొలిసారి తమ దేశంలో అడుగుపెట్టిన పుతిన్కు కిమ్ ఘన స్వాగతం పలికారు. కరచాలనం చేస్తూ, ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఎయిర్పోర్టు నుంచి భారీ కాన్వాయ్తో ఆతిథ్య గృహానికి రష్యా అధ్యక్షుడు బయలుదేరారు. ఈ మార్గంలోని వీధులన్నీ రష్యా జెండాలు, పుతిన్ చిత్రాలతో నింపేశారు.

## త్యాగం, వారసత్వం పోరాటం రాహుల్ తత్వం

### రాహుల్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్స్లో రాహుల్ గాంధీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడటం అతని వ్యక్తిత్వమని పేర్కొన్నారు. వెనుకబడిన వారికి అండగా ఉండాలనేది ఆయన దృా ఎక్పథమన్నారు. త్యాగం, వారసత్వం, పోరాటం ఆయన తత్వమని రాహుల్ అన్నారు. ఆయన తెలివైనవాడని.. భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి రేవంత్ హృా ఎదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కరీంనగర్ బస్ స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి

# జీవితకాలం ఉచిత బస్ పాస్


### డెలివరీ చేసి మానవత్వం చాటిన ఆర్టీసీ సిబ్బందికి ఘన సన్మానం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కరీంనగర్ బస్ స్టేషన్ లో పుట్టిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్ ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్ ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్ ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. కరీంనగర్ బస్ స్టేషన్ లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్ భవన్ లో బుధవారం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ నెల 16న కూమారి అనే గర్భిణీ, తన భర్తతో కలిసి భద్రాచలం బస్సు కోసం కరీంనగర్ బస్ స్టేషన్ కు వచ్చారు. ఆమెకు బస్ స్టేషన్ లో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ లోగా నొప్పులు ఎక్కువ కావడంతో.. ఆర్టీసీ మహిళా సిబ్బంది ముందుకు వచ్చారు. చీరలను అడ్డుపెట్టి నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల పుట్టింది. అనంతరం అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్పూర్తితో వ్యవహరించి.. సకాలంలో కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవాని, రేణుక, రజనీ కృాఎష్ణ, అంజయ్య సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతర్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. వారి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృాఎష్ణకాంత్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## తైవాన్ చేతికి అమెరికా సాయుధ డ్రోన్లు

- శత్రువులకు చుక్కలు చూపిస్తామంటున్న ఇరు దేశాలు
- ఈ సాయంలో 1000కిపైగా సాయుధ డ్రోన్లు ఉన్నట్లు వార్తలు
- సాయుధ డ్రోన్లు అందించడంపై తీవ్రంగా నిరసిస్తున్న చైనా



వాషింగ్టన్ : తైవాన్కు అమెరికా సాయుధ డ్రోన్లు భారీ సంఖ్యలో తరలిపోతున్నాయి. అమెరికా, తైవాన్ మధ్య జరిగిన ఒప్పందంలో తైవాన్ దేశానికి అమెరికా సాయుధ డ్రోన్లు విక్రయించనుంది. ఇందులో భాగంగా ఆమోదముద్ర వేసింది. అయితే ఇరు దేశాలు కుదుర్చుకున్న ఒప్పందంలో సుమారు 1000కిపైగా సాయుధ డ్రోన్లు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాను ముప్పు తిప్పిన పెట్టిన డ్రోన్లు.. తాజాగా, తైవాన్ చేతికి అందనున్నాయి. దీంతోపాటు 60 మిలియన్ డాలర్ల విలువైన 720 స్విచ్ బ్లేడ్ డ్రోన్లు, ఫైర్ కంట్రోల్ వ్యవస్థలను తైవాన్కు అమెరికా అందించనుంది. అలాగే 291 ఆల్టియూస్ 600ఎం లాయిటరింగ్ ఆయుధాలు, సపోర్టింగ్ వ్యవస్థలు సరఫరా చేయనుంది. ఈ విషయాన్ని అమెరికా డిఫెన్స్ నుంచి ప్రకటన వెలువడింది.

తైవాన్పై గత కొంతకాలంగా సైనిక ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో సాయుధ డ్రోన్లతోపాటు ఇతర వ్యవస్థలను అమెరికా విక్రయించేందుకు నిర్ణయం తీసుకుంది. అయితే అమెరికాలోని తైవాన్ రిలేషన్స్ యాక్ట్ కింద..దేశ ఆత్మరక్షణ చేసుకునేందుకు అవసరమైన ఆయుధాలను సరఫరా చేసే అవకాశం ఉంది. కానీ, ఈ చర్యలను ఇప్పటికే చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తోంది. ఇటీవల షంగ్రిలో జరిగిన సదస్సులోనూ చైనా విమర్శలు చేసింది. కొంతమంది తైవాన్ అధికారులతో అక్రమంగా సంప్రదింపులు జరపడంతోపాటు ఆయుధాలు సరఫరా చేస్తున్నారని ఆరోపించింది.

ఎలా పనిచేస్తాయంటే?

సాయుధ డ్రోన్లను ది స్విచ్ బ్లేడ్ పేరుతో అమెరికాకు చెందిన ఏరో వైర్మెన్మెంట్ సంస్థ తయారు చేస్తోంది. ఇందులో స్విచ్ బ్లేడ్ 300, 600 వంటి రకాలు ఉంటాయి. అతి చిన్న సైజులో ఉన్న లాయిటరింగ్ మ్యూనిషన్ అంటే గాల్లో చక్కర్లు కొడుతూ.. లక్ష్యం కనిపించగానే.. వాటిపై పడి దాడి చేసేవి. ఇవి సూసైడ్ డ్రోన్ కేటగిరిలోకి వస్తాయి. ఈ డ్రోన్లను సైనికుడు బ్యాక్ ప్యాక్లో పెట్టుకొని ప్రయాణించే వెసులుబాటు ఉంటుంది. అంతేకాకుండా ఈ డ్రోన్లను కొండలు, సముద్రాలు, గాల్లో నుంచి కూడా అనుకున్న లక్ష్యం వైపు ప్రయోగించవచ్చు. వీటిని ప్రయోగించిన తర్వాతే దీని రెక్కలు విచ్చుకొని గాల్లో డ్రోన్లా ఎగురుతుంది. వీటితో 10 కిలోమీటర్ల దూరం నుంచి సైనిక వాహనాన్ని ధ్వంసం చేసే అవకాశం ఉంటుంది.స్విచ్ బ్లేడ్ 300 డ్రోన్లను కేవలం రెండు నిమిషాల్లో ప్రయోగానికి సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఈ డ్రోన్లు సుమారు 2.5 కిలోల బరువు ఉంటుంది. ఈ డ్రోన్ల పొడవు విషయానికొస్తే.. 24 అంగుళాలు ఉంటుంది. ఈ డ్రోన్లు దాదాపు 10 కిలోమీటర్ల అవతల లక్ష్యాలను సైతం ఛేదిస్తాయి. అయితే ఈ డ్రోన్లు 500 అడుగుల కంటే తక్కువ ఎత్తులో కేవలం 10 నిమిషాలు మాత్రమే ఎగరనున్నాయి.

## ఈ నెల 21న తెలంగాణ కేబినెట్ భేటీ

- అసెంబ్లీ సమావేశాలు, పథకాల అమలుపై చర్చ
- రుణమాఫీ, రైతు భరోసా విధివిధానాలపై చర్చించే అవకాశం
- విభజన హామీల అంశం కేంద్ర ప్రభుత్వం జరపాల్సిన అంశాలు
- ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం అంశంపై ప్రత్యేక చర్చ జరిపే అవకాశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ కేబినెట్ మరోసారి భేటీ కానున్నది. ఈ నెల 21న సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానున్నది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, పథకాలకు సంబంధించి నిధుల సమీకరణ, రుణమాఫీ, రైతుభరోసా విధివిధానాలపై చర్చించనున్నారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, పవర్ కమిషన్ల విచారణ కాలం పెంపుపై నిర్ణయం తీసుకునే అంశంతోపాటు విభజన అంశాల్లోని 9, 10 షెడ్యూల్ కు సంబంధించిన ఆస్తులపై చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ఈ భేటీలో రైతు భరోసా, రైతు రుణమాఫీపై క్లారిటీ వచ్చే అవకాశమున్నట్లు సమాచారం.

## కాలుకు ముల్లు గుచ్చుకుంటే పంటితో తీసే వాడే నాయకుడు

### ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కుకట్ పల్లి నియోజకవర్గంలో లోటస్ కమ్యూనిటీ వాసుల కృా ఎతజ్ఞత సభలో పాల్గొన్న మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఒక నియోజకవర్గంలో తక్కువ ఓట్లు వచ్చాయని, ఇంకొక నియోజకవర్గంలో ఎక్కువ ఓట్లు వచ్చాయని.. ఒకరు ఎక్కువ.. ఒకరు తక్కువ.. అనే పద్ధతిలో కాకుండా అందరికి ఓకే ఎంపీలా పని చేస్తా తప్ప.. కొందరి వాడిలా ఉండనని మాటిస్తున్నాననీ తెలిపారు. నా 24 సంవత్సరాల రాజకీయ డిక్షనరీలో నాట్ పసిబుల్ అనేది లేదు. నా రాజకీయ చరిత్ర ఒక తెరిచిన పుస్తకం లాంటిది. నేను తెలంగాణ మొదటి ఆర్థిక మంత్రిగా పనిచేసిన, కరోనా కష్టకాలంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా కూడా పనిచేశాను. నా గురించి సంపూర్ణంగా తెలిసే ఓటు వేశారు. ఆ నమ్మకాన్ని, విశ్వాసాన్ని సమున్నతంగా నిలపడమే నా కర్తవ్యం అని స్పష్టం చేశారు. అలంకారం కోసమో డావు, దర్పం కోసం పదవి అనే కాన్సెప్ట్ ఉన్నోడిని కాదు నేను. అధికారం వచ్చాక కాలుకు ముల్లు విరిగితే పంటితో పీకే కల్చర్ రాజకీయ నాయకుడికి ఉండాలన్నారు. ఎంపీలు కూడా నియోజకవర్గాలకు వస్తారా, పని చేస్తారా అనే భావన ప్రజల్లో ఉంది కానీ దాన్ని బొంబాట్ చేసే కర్తవ్యం నా మీద ఉన్నట్లుగా భావిస్తున్నాను. మీ చుట్టూ తిరగడమే, మిమ్మల్ని గోసవుచ్చుకోవటమే నా వ్యాపకంగా ఉంటుంది. నేను కొంత సమీక్ష చేసుకున్నాను, మీరు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో నా పాత్ర ఉంటుందని చెప్పడానికి వచ్చాను, తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు.మీకు మీరే కథానాయకులై, నేను గెలిస్తే మేమే గెలిచినట్లుగా ఫీలయ్యారు కాబట్టే దాదాపు నాలుగు లక్షల మెజారిటీ ఇచ్చారు. ఈ గెలుపు ప్రేమతో, ఇష్టంగా తెచ్చుకున్నది కాబట్టి దాన్ని ఫుల్ ఫిల్ చేయాల్సిన బాధ్యత నామీద ఉంది. ఈ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, శ్రీకర్ రావు, షేఖ్ షాజహాన్, ప్రీతం రెడ్డి, లక్ష్మి, రేవతి, పావని అనూష తదితరులు పాల్గొన్నారు.

## నీట్ దేశంలోనే అతిపెద్ద స్కామ్

- మెడికల్ వృత్తిలోకి వెళ్ళే విద్యార్థులను తప్పదోవ పట్టిస్తున్న ఎన్‌ఏటీ
- 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తుతో చేలగాటం ఆడుతున్న ఏజెన్సీపై చర్యలు చేపట్టాలి
- నీట్ పరీక్ష నిర్వహణను ఏ రాష్టానికి ఆ రాష్టానికి అప్పగించాలి
- జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః భారత దేశంలోనే నీట్ అనేది అతిపెద్ద స్కామ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృాఎష్ణయ్య ఆరోపించారు. దేశమంతా ఎలక్షన్ ఫలితాల మీద దృాఎష్టి సారించిన టైంలో నీట్ రిజల్ట్స్ బయటికి వచ్చాయి. ఈ ఫలితాలు రావలసిన తేది జూన్ 14.న కానీ, ఎలక్షన్ రిజల్ట్స్ రోజునే హడావిడిగా ఎందుకు విడుదల చేశారని ప్రశ్నించారు. నీట్ పై సుప్రీం కోర్టు జడ్జ్ ద్వారా విచారణ చెయ్యించాలని, మెడికల్ వృాఎత్తి లోకి వెళ్ళాలి అనుకునే విద్యార్థులకి ఎంట్రన్స్ డోర్ అయిన నీట్, పరీక్ష అవకతవకలతో 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్న ఏజెన్సీ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం నీట్ అభ్యర్థులకు మద్దతుగా బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృాఎష్ణ ఆద్వర్యంలో నీట్ అభ్యర్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్, సి.రాజేందర్, అనంతయ్య తదితర బీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృాఎష్ణయ్య మాట్లాడుతూ నీట్ అనేది అతి కష్టమైన పరీక్ష, ప్రతి సంవత్సరం కేవలం ఒకరు లేదా ఇద్దరు మాత్రమే అల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధిస్తారు. కానీ ఈ సారి మాత్రం ఏకంగా 67 మంది అల్ ఇండియా లెవల్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఇలా ఉండగా రెండు మూడు ర్యాంక్ లు సాదించిన వారు మొత్తం 720 మార్కులకు గాను 719, 718 సాధించారు. కానీ చరిత్రలో ఇటువంటి ఫలితాలు ఎప్పుడు రాలేదు. 8 మంది విద్యార్థులకు ఒకే ఎక్సామ్ సెంటర్ నుండి అల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ రావటం బట్టే తెలుస్తుంది, నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాలను బయట పెడుతుంది. ఎన్ఏటీ చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవటానికి ఎలక్షన్ ఫలితాల రోజునే పరీక్ష ఫలితాలు కూడా విడుదల చేయటం వెనుకాల కుట్ర దాగిఉంది. టెక్నికల్ సమస్య వలన పరీక్ష నిర్వహించాల్సిన టైమ్ కన్నా లేటుగా నిర్వహించి, మరియు ముగించాల్సిన సమయంలోనే పరీక్ష ముగించగా, సమయం కోల్పోయిన విద్యార్థులు కోర్టుని ఆశ్రయించగా, హడావిడిగాఎన్ఏటీ సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్క్స్ కలువుతామని ప్రకటించింది. దీనివలన మెరిట్ స్టూడెంట్స్ నష్టపోయారు. దేశ వ్యాప్త ఆందోళనలతో గ్రేస్ మార్క్స్ ను తొలగిస్తున్నాము అని తెలిపింది. నీట్ పరీక్ష నిర్వహణలో విఫలమైన ఏజెన్సీ పై సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జ్ ద్వారా విచారణ జరిపించి, దీని వెనుక ఉన్న ఎంతటివారినైనా వదిలిపెట్టకుండా దేశ ద్రోహం కింద శిక్షించాలని ఆర్. కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. నీట్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వాళ్ళకు అండగా ఉంటాం వారి పక్షాన పోరాడటం ఆర్. కృాఎష్ణయ్య న్యాయకత్వంలో ఉద్యామిస్తామని వేముల రామకృాఎష్ణ అన్నారు.ఈ సమావేశంలో నందా గోపాల్, రాజేందర్, రామ్ దేవ్, బలరామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు గుడ్‌న్యూస్ : అర్హత కలిగిన వారి అకౌంట్‌లో రూ.2500

తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి మహిళకు రూ.2500 చొప్పున ఇవ్వనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఆ ఆరు గ్యారంటీల్లో ప్రతి ఇంట్లో అర్హత కలిగిన మహిళకు రూ.2500 చొప్పున ఇవ్వడం కూడా ఉంది. త్వరలోనే ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు లేనివారికి ఇంటి స్థలం, అలాగే రూ.5 లక్షలు అందించే పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. అన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అందులో భాగంగానే కొన్ని పథకాలను అమలులోకి తెచ్చారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగియడంతో మరికొన్ని హామీలను అమలు చేయబోతున్నారు.
మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వబోతున్నారు. ఈ పథకంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా కీలక ప్రకటన చేశారు. వంగవీటి రాధాకు బంపర్ ఆఫర్..? మైనర్ బాలిక హత్య కేసులో తండ్రే నిందితుడు: కోరిక తీర్చలేదనే ఘోరం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు రూ.2500 అందుతాయని, ఈ విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు. ఎటువంటి పింఛన్లు పొందని కుటుంబాల్లోని మహిళలకు మాత్రమే నెలకు రూ.2500 అందుతాయన్నారు. జులై నుంచి ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది.
తెలంగాణలో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తోంది.
ఈ పథకం విజయవంతమైంది. ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కూడా ఏపీలో ఇదే పథకాన్ని ప్రారంభిస్తోంది. దీనికి సంబంధించిన విధివిధానాలపై అధికారులు అధ్యయనం చేసి నివేదిక రూపొందించారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం రాగానే ప్రారంభించనున్నట్లు ఏపీ రవాణాశాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# శాంతిభద్రతలు క్షీణించాయి

**కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు : మాజీ మంత్రి హరీశ్‌రావు**



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ప్రారంభమై 19 రోజులు అవుతున్నా ఇప్పటి వరకూ పాఠ్యపుస్తకాలు అందించకపోవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడుతూ ట్వీట్ చేశారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వానికి విద్య మీద, విద్యార్థుల భవిష్యత్తు మీద ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం.. అంటూ హరీష్ రావు అన్నారు. 422 జూనియర్ కాలేజీల్లో లక్షా 60 వేల మంది పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారన్నారు. వారికి నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలోని కొన్ని జూనియర్ కాలేజీల్లో మొదటి ఏడాది జీరో అడ్మిషన్స్ నమోదవడం పట్ల ప్రభుత్వం దృష్టి సారించి ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు, జూనియర్ కాలేజీల్లో విధులు నిర్వర్తించే 1,654 గెస్ట్ ఫ్యాకల్టీని రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జూనియర్ కాలేజీల్లో పోస్టులు మంజూరు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్ రావు వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతలపై కూడా హరీష్ రావు స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనేటందుకు వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలే నిదర్శన మంటూ హరీష్ రావు ట్వీట్ చేశారు. గడిచిన వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్ లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం చోటుచేసుకున్నది. రక్షించాల్సిన పోలీసే, తోటి మహిళా కానిస్టేబుల్ ను భక్షించే దుర్ఘటన నిన్న భూపాలపల్లి జిల్లాలో జరగడం అత్యంత హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం తక్షణం స్పందించి కారకుడైన ఎస్సై పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. గత పదేళ్ళలో శాంతి భద్రతలకు చిరునామాగా మారిన తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో భద్రత ప్రశ్నార్థకమవటం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇకమీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతలు కాపాడాలని కోరుతున్నాం.. అంటూ హరీశ్ రావు ట్వీట్ లో తెలిపారు

# నాణ్యమైన డాక్టర్లను అందించడమే లక్ష్యం



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: తెలంగాణలోని ప్రైవేట్ వైద్య విద్య కళాశాలల యాజమాన్యం, డీన్లు, ప్రిన్సిపాల్స్‌తో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత గురించి మంత్రి వివరించారు. కళాశాలల సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై వారితో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని మంత్రి చెప్పారు. మెరుగైన విద్యను విద్యార్థులకు అందించి ఉత్తమ డాక్టర్లుగా వారిని తీర్చిదిద్దాలని కళాశాల యాజమాన్యాలకు సూచించారు. తెలంగాణలో నాణ్యమైన డాక్టర్లను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రాజనర్సింహ చెప్పారు. హెల్త్ ఎడ్యుకేషన్కు తెలంగాణను బెస్ట్ డెస్టినేషన్గా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య విద్య కళాశాలలతోపాటు డెంటల్ కాలేజీల్లోనూ మెరుగైన విద్య అందించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్య విద్య అందించేందుకు ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యానికి సంబంధించి మూడు రకాల టాస్క్‌ఫోర్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల పర్యవేక్షణ కోసం క్లినికల్ ఎస్టాబ్లిష్, ఫార్మా మెడికల్లో డ్రగ్స్ నియంత్రణకు, ఫుడ్ క్వాలిటీ కోసం ఇలా మూడు టాస్క్‌ఫోర్సులను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి రాజనర్సింహ వెల్లడించారు.

# కాంగ్రెస్ నాయకులవి కుట్ర రాజకీయాలే



- **కాంగ్రెస్‌వి గుంటనక్క వేషాలు**
- **ఆ పార్టీ నాయకులవి ఎప్పుడూ కుట్రల రాజకీయాలే**
- **బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ నాయకులవి కుట్ర రాజకీయాలు, గుంటనక్క వేషాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వి సుభాష్ అన్నారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్డిఏ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, ఇండీ కూటమి అధికారంలోకి వస్తుందంటూ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే.. అధికార పైత్యం ఎంత పట్టుకుందో ఇట్టే అర్థమవుతోందన్నారు. దేశంలో ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తోకపార్టీలతో పొత్తుపెట్టుకుని ముక్కీమూలిగి వందసీట్లు మాత్రమే సాధించిందన్నారు.
ఎన్డీయే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలుపన్నడం చూస్తుంటే కాంగ్రెస్ వి నీచ రాజకీయాలని మరోసారి రుజువైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీల పేరుతో గారడీలు చేసి 400 పైగా హామీలతో 420 వేషాలకు తెరదీసిందన్నారు. వందరోజుల్లో హామీల అమలు చేస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక ప్రజలను మరోసారి మోసం చేసిందనీ, ఆరు నెలల్లోనూ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకున్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎప్పుడు అధ:పాతాళంలోకి పడిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణలో ప్రజలకు ఒరగబెట్టింది లేదు కాని.. ఎన్డీయే ప్రభుత్వాన్ని కూలదోసి దేశాన్ని ఉద్ధరిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుంటే.. విభజన భారత్ కోసం కాంగ్రెస్ కుట్రలు చేస్తోందనీ, కాంగ్రెస్ పార్టీ కథ కంచికి చేరిందని మొన్నటి లోక్ సభ ఎన్నికల ద్వారా మరోసారి రుజువైందన్నారు. వరసగా 2014, 2019 ఎన్నికల్లో రెండు అంకెల సంఖ్యకే పార్టీ బలం పరిమితమయిందన్నారు. ఒకసారి సోనియా గాంధీ నాయకత్వంలో, మరోమారు రాహుల్ గాంధీ సారథ్యంలో శతాధిక సంవత్సరాల పార్టీ చచ్చుబడిపోయింది. ఇప్పుడు మూడవసారి మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో అదే పునరావృతమైందన్నారు. బాధ్యతలు లేని అధికారాన్ని చెలాయించే దుకు అలవాటు పడిన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ బతికి బట్ట కట్టడం కాదు కదా, ఐసీయూ నుంచి బయటకు రావడం కూడా జరిగే పని కాదన్నారు. గడిచిన 23 సంవత్సరాలలో ఒక్క సెలవు కూడా తీసుకోకుండా దేశం కోసం పనిచేసిన వారు నరేంద్ర మోదీ అని, ఓటమి దెబ్బలు తిని బ్యాంకాక్ కు నెలల తరబడి పారిపోయి కాడి ఎత్తేయడం రాహుల్ గాంధీకి అలవాటు అని అన్నారు. ఇండియా కూటమి అవినీతిపరులుకు చిరునామా. కుటుంబ పాలకుల అడ్డా. మెజారిటీ ప్రజల మనోభావాలను నిరంతరం కించపరిచే ప్రజాస్వామ్య ద్వేషుల కూటమి. వీరికి కూడా రాహుల్ మీద నమ్మకం లేదన్నారు. మోదీ స్థానంలో రాహుల్ను నిలబెట్టే దింపుడు కల్లం ఆశలు చెల్లవని గుర్తుంచుకోవాలన్నారు. 2024 ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూసినా బుద్ధిరాని ఇండీ కూటమి బీజేపీ, ఎన్డీఏ సంఖ్యా బలాన్ని తగ్గించేందుకు, తద్వారా తమ ఉనికిని కాపాడు కునేందుకు కుట్రలు మొదలుపెట్టడం నీచ రాజకీయానికి పరాకాష్ట అని అన్నారు. ఊదు కాలదు.. పీరు లేవదు.. దేశంలో భవిష్యత్తులోనూ కాంగ్రెస్ గెలిచేది లేదు.. రాహుల్ బాబా ప్రధాని అయ్యేది లేదన్నారు.

# నమ్మకాన్ని వమ్ము చేయను

- **ఎంపీ ఈటల రాజేందర్**
- **ఈటలకు అభినందనల వెల్లువ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తన పైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన ఈటెల రాజేందర్ కు పలువురు భారతీయ జనతా పార్టీ నేతలు అభినందించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లిలో బుధవారం ఈటెల రాజేందర్ పర్యటించారు ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ సిహెచ్ హనుమంతరావు ఇంటికి ఈటెల రాజేందర్ వెళ్లారు. ఇక్కడ ఈటెల రాజేందర్ ను భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ రావు, అద్వానీ సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు లతోపాటు బిజెపి నాయకులు ఈటలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మెజారిటీ సాధించిన ఏకైక ఎంపీ నియోజకవర్గం మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా ఎంపికయానని స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గంలో దాదాపు నాలుగు లక్షల మెజారిటీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు చెబుదామని నాలుగు రోజుల నుంచి అన్ని నియోజకవర్గాలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో పూర్తిస్థాయిలో వాళ్లను కలవలేకపోయాం కాబట్టి ఇవాళ వాళ్లను కలుస్తున్నప్పుడు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్పల్లి నుంచి బిజెపి కాకుండా జనసేన పోటీ చేసింది, మీకు ఇక్కడ ఓట్లు పడతాయా అన్నారు. కానీ ఇక్కడ కూడా 25 వేల పైచిలుకు మెజారిటీ వచ్చింది. రాబోయే కాలంలో ఈ ఒరువడిని, ఈ గెలుపుని మరింత గొప్పగా నిలిపే భాగంగా మా కార్యకర్తలు గానీ, నాయకులు గాని మరింత అకుంఠిత దీక్షతో పని చేస్తారని భావిస్తున్నాను. మా మీద ఏదైతే నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తాం. సమస్యల పరిష్కారంలో పూర్తిస్థాయిలో దోహదపడతామని హామీ ఇస్తున్నాను.

# అభివృద్ధి కోసం సీఎంను, ఎంపీని కలుస్తా

- **నియోజకవర్గ అభివృద్ధి ప్రధానం**
- **ఎన్నికల వరకు రాజకీయాలు**
- **అభివృద్ధిలో పార్టీల పక్షపాత వైఖరి ఉండకూడదు**
- **కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధియే ధ్యేయం**
- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీలను సైతం కలవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జి.హెచ్.యం.సి. అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా అందరి సహకారంతో డ్రైనేజీ, మంచినీటీ, ట్రాఫిక్ సమస్యలను నిర్మూలించామన్నారు, ప్రభుత్వం మారిన ఆరు నెలల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోగా గత సంవత్సరంలో 65 కోట్ల రూపాయలతో రోడ్లు డ్రైనేజీ మంచినీటి పైప్లైన్ లకు శంకుస్థాపనలు చేసి టెండర్లు జరిగిన అలాంటి పనులను పక్కన పెడుతున్నారని జిహెచ్ఎంసి అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రభుత్వాలు మారిన ప్రజలకు చేసే అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని, కూకట్ పల్లి నియోజకవర్గం లోని చెరువుల నందు గుర్రపు డెక్కలు తొలగించాలని, దోమల మందు పిచికారీ చేయాలి అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు తెలిపారు. అంతేకాకుండా అభివృద్ధి కొరకు ఎక్కడికి వెళ్లడానికైనా వెనకాడనని ముఖ్యమంత్రిని మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్ ని కలిసి పెండింగ్ లో ఉన్నకూకట్ పల్లి నియోజకవర్గ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలుపడానికి వెనుకాడనని తెలిపారు.
ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నరసింగ్ యాదవ్, పండాల సతీష్ గౌడ్, శిరిషా బాబురావు, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, మందాడి శ్రీనివాస్ రావు, కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, శ్రీహరి, జి.హెచ్.యం.సి. డి.సి.లు రమేష్, ఎస్.సి. చెన్నారెడ్డి, వాటర్ వర్క్స్ జి.యం.ప్రభాకర్, ఇంజినీరింగ్ ఈ ఈ సత్యనారాయణ, సి.ఈ., ఏ.ఈ.లు, జి.హెచ్.యం.సి. వివిధ భాగాల అధికారులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజం

- **పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగు వేస్తుంది**
- **ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారన్నారు**
- **విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి**
- **మెదక్ జిల్లా కుల్చారం మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్స్ పాఠ్యపుస్తకాలు అందజేసిన**
- **రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బడిబాట కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఉత్తేజాన్ని నింపుతుందని రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్బుక్కులు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని, స్థానిక శాసనసభ్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించి, బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ విద్యతోనే అంతరాలు పోవాలని, ఆర్థిక సామాజిక అంతరాలను తగ్గించేది విద్య అని తెలిపారు. చదువును కొనకండి, చదువుకోండని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్య అభ్యసించాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగా . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలుచేపడుతున్నామన్నారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పునః ప్రారంభమైన మొదటి రోజే రాష్ట్రంలో ఎన్నడు జరగని విధంగా పాఠ్యపుస్తకాలు, నోట్బుక్లు, యూనిఫామ్ లు విద్యార్థులకు అందించడం ముఖ్యమంత్రికి విద్యాశాఖ విద్యా పట్ల ఉన్న ఆసక్తి నిదర్శనమని అన్నారు. అనంతరం మంత్రి, స్థానిక శాసనసభ్యులు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్,ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య, పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేసామన్నారు మహిళ సంఘాలచే కుట్టించిన ఏకారుప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పాఠశాలల అభివృద్ధి పనులలో నేను అనుకున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో 90 శాతం పనులు పూర్తయినాయని, వారంలోగా వంద శాతం పుర్తవుతాయని అన్నారు. నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న ఐదేళ్ల పై బడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేసేలా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. అనంతరం కుల్చారం మండలంలో 120,00 లక్షలతో నూతనంగా నిర్మించిన మండల ప్రజా పరిషత్తు భవనాన్ని ప్రారంభించారు. పోతంశెట్టిపల్లి గ్రామం నందు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించుటకు 250,00 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం బ్యాంకర్ల వార్షిక రుణపత్రాళికను ఆవి ష్కరించి మాట్లాడారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదని పేర్కొన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలి. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదని తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందని స్పష్టం చేశారు.

## కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్‌ను

# సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగింపు

**మల్టీజోన్ ఐజిపి ఏవి రంగనాథ్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహిళా పోలీస్ కానిస్టేబుల్ పై లైంగిక దాడులకు పాల్పడినందు గాను కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ ను సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్ 1 ఐ జి పి శ్రీ ఏ. వి.రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ పై స్టేషన్ ఎస్. ఐ భవాని సేన్ తుపాకీ చూపించి లైంగిక దాడికి పాల్పడినట్లు సదరు మహిళా హెడ్ కానిస్టేబుల్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో భూపాలపల్లి ఎస్పీ చేపట్టిన విచారణ లో ఎస్. ఐ మహిళా హెడ్ కానిస్టేబుల్ పై లైంగిక దాడికి పాల్పడినట్లుగా నిజ నిర్ధారణ కావడంతో పాటు ఎస్. ఐ భవాని సేన్ గత 2022 జులై మాసంలో లైంగిక వేధింపులకు పాల్పడంతో ఇతనిపై ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. సదరు ఎస్. ఐ తన హోదా అడ్డుపెట్టుకొని మరో ముగ్గురు మహిళా పోలీస్ కానిస్టేబుళ్ల పై లైంగిక దాడులకు పాల్పడినట్లుగా ఆరోపణలు రావడంతో పాటు ఎస్. ఐ తరుచుగా లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడే వ్యవహారం పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట దిగజార్చే విధంగా ఉంది. ఎస్. ఐ పై ఈ పరిస్థితుల్లో విచారణ చేయడం సరైన నిర్ణయం కాదనే ఆలోచనతో కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ పై ఎలాంటి విచారణ లేకుండానే భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుండి శాశ్వతంగా తొలగిస్తునట్లుగా మల్టీ జోన్ ఐ జి పి ఏ. వి. రంగనాథ్ వెల్లడించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీ




- **హైదరాబాద్ జర్నలిస్టు సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు**
- **జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు**
- **రాష్ట్ర సమాచార పౌర సంబంధాల రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
- **ఖమ్మంలో టీయూడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీ ని తీసుకు వస్తామని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదని విమర్శించారు.
త్వరలోనే ఆ స్థలాలను హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారం, పది రోజుల్లోనే దానికి సంబంధించిన జీవో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అలాగే హైదరాబాద్లో మిగిలిపోయిన మిగతా జర్నలిస్టులకు, జిల్లాలు, మండలాల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీని తీసుక వస్తున్నామని చెప్పారు. గతంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవో ఆగిపోయిందని తెలిపారు.
మరొక స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించామని ఆ ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ప్రకటించారు.
అక్రిడిటేషన్ల గడువు ఈ నెలాఖరు తో ముగుస్తున్నదని, మరో మూడు మాసాల పాటు గడువు పెంచుతున్నామని దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఒకటి వెలువడనున్నాయని మంత్రి పేర్కొన్నారు. వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఐజేయూ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అక్రిడిటేషన్ కార్డుల

# గడువు మూడు నెలలు పొడిగింపు



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) సదుపాయాన్ని సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్లు అయిన జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడిటేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్నది. ఆ గడువు ఈ నెల జూన్ 30 తో ముగిస్తుండగా, గడువు తేదీ అమలును సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆ ఉత్తర్వులలో తెలిపారు.

# అత్యంత విలువైన సెలబ్రిటీలు వీళ్లు



1
విరాట్ కోహ్లీ
227.9
మిలీయన్
డాలర్లు


## సరికొత్త రికార్డు నెలకొల్పిన విరాట్ కోహ్లీ

## బాలీవుడ్ స్టార్స్ షారుఖ్, రణవీర్ ను వెనక్కి నెట్టేసిన రన్ మెషిన్

**భారతదేశంలోని అత్యంత విలువైన సెలబ్రిటీల జాబితా విడుదలైంది. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఈసారి అగ్రస్థానంలో నిలవడం విశేషం . క్రోల్ రిపోర్ట్ ప్రకారం, బ్రాండ్ వాల్యూ పరంగా బాలీవుడ్ స్టార్స్ షారుఖ్ ఖాన్, రణవీర్ సింగ్ లాంటి బాలీవుడ్ స్టార్లను కింగ్ కోహ్లీ అధిగమించాడు. గతేడాది విరాట్ కోహ్లీ బ్రాండ్ వ్యాల్యూ ఒక్కసారిగా పడిపోయింది. కానీ తాజాగా విడుదలైన 'సెలబ్రిటీ బ్రాండ్ వాల్యుయేషన్' రిపోర్ట్‌లో విరాట్ కోహ్లీ బ్రాండ్ విలువను, పాపులారిటీని తిరిగి పొందగలిగాడు**

## మళ్లీ ఫామ్‌లోకి షారూఖ్


షారుఖ్ ఖాన్ 120.7 మిలీయన్ డాలర్లు
3



నాలుగేళ్ల విరామం తర్వాత షారుఖ్ ఖాన్ మళ్లీ బుల్లితెరపైకి జవాన్ మరియు పఠాన్ వంటి విజయాల వరకు, బాలీవుడ్ కూడా గెలుచుకున్నాడు. ఖాన్ యొక్క ఎండార్స్మెంట్ శాతం విస్తరించింది మరియు అతని పునరాగమన బలపడ్డాయని క్రోల్ వాల్యుయేషన్ అడ్వైజరీ సర్వీసెస్ ఎవరెస్ట్, మింత్రా మరియు స్విట్వంటి కొన్ని ప్రముఖ యొక్క తాజా ప్రకటన ప్రచారం, దిగ్గజ నటులు అతిపెద్ద స్క్రీన్ను అలంకరించారు."2023లో %వి%120.7 మిలియన్ల బ్రాండ్ నుండి అత్యంత విలువైన సెలబ్రిటీల అని జైన్ చెప్పారు. కింగ్ ఖాన్గా ప్రసిద్ధి %వి%55.7 మిలియన్ల వచ్చాడు. బాక్సాఫీస్ వద్ద విఫలమైన 2018 జీరో నుండి 2023లో రారాజు ప్రేక్షకుల హృదయాలను మాత్రమే కాకుండా బ్రాండ్లను పోర్ట్ఫోలియో గత సంవత్సరం 20 కంటే ఎక్కువ బ్రాండ్లతో 60 సంవత్సరంలో ఎండార్స్మెంట్ రుసుములు కూడా 20-25 శాతం మేనేజింగ్ డైరెక్టర్ అవిరల్ జైన్ మనీకంట్రోల్కి తెలిపారు. దయవాల్, బ్రాండ్లు అతని పోర్ట్ఫోలియోకు జోడించబడ్డాయి. ఎవరెస్ట్ స్పైసెస్ అమితాబ్ బచ్చన్ మరియు షారూఖ్ ఖాన్, టైమ్స్ స్క్వేర్ యొక్క మూడు బ్లాక్బస్టర్ హిట్ల నేపథ్యంలో షారూఖ్ ఖాన్ విలువతో మూడవ స్థానానికి చేరుకున్నాడు. ఇది 2020 జాబితాలో మొదటి ఐదు క్లబ్ల స్టార్లకు తిరిగి వచ్చింది" చెందిన ఈ నటుడు 2022లో బ్రాండ్ విలువ నుండి గత సంవత్సరం ఏడు ర్యాంక్లకు ఎగబాకారు.



రణవీర్ సింగ్ 203.1 మిలీయన్ డాలర్లు
2



అలియా భట్101.1 మిలీయన్ డాలర్లు
5

అత్యంత విలువైన ఇండియన్ సెలబ్రిటీగా కోహ్లీ టీమిండియా దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీ గ్రౌండ్ లో పరుగుల వరద పారించడమే కాకుండా, తన ఆస్తులను వెనుకేసుకోవడంలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నాడు. తాజాగా భారత్ లో అత్యంత విలువైన సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకున్నాడు. సెలబ్రిటీల బ్రాండ్ వాల్యుయేషన్ క్రోల్ విడుదల చేసిన లేటెస్ట్ నివేదిక(2023)లో ఈ విషయాన్ని వెల్లడించింది. బాలీవుడ్ స్టార్ హీరోలు రణవీర్ సింగ్, షారుఖ్ ఖాన్ ను వెనక్కి నెట్టి మరీ ఆయన ఈ ఘనత దక్కించుకున్నాడు. 2022లో రెండో స్థానంలో నిలిచిన కోహ్లీ.. గతేడాది బాలీవుడ్ స్టార్లు రణ్వీర్ సింగ్ (రూ. 1693 కోట్లు), షారుఖ్ ఖాన్లను (రూ. 1001 కోట్లు) అధిగమించి భారత దేశంలో అత్యంత విలువైన సెలబ్రిటీగా అవతరించాడు. కోహ్లీ 2017 నుంచి వరుసగా (మధ్యలో 2022లో రెండో స్థానం) ఆరు సార్లు భారత దేశంలో అత్యంత విలువైన సెలబ్రిటీల జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు.

**ఇంతకీ విరాట్ కోహ్లీ ఆస్తుల విలువ ఎంతో తెలుసా?**

టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ భారత దేశపు అత్యంత విలువైన సెలబ్రిటీల జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. సెలబ్రిటి బ్రాండ్ వాల్యుయేషన్ నివేదిక ప్రకారం కోహ్లీ బ్రాండ్ వాల్యూ 2023 సంవత్సరంలో రూ. 1901 కోట్లకు చేరింది. 2022తో పోలిస్తే గతేడాది కోహ్లీ ఓవరాల్ బ్రాండ్ వాల్యూ 29 శాతం మేర పెరిగింది.

**రణవీర్ సింగ్, షారుఖ్ ఖాన్ ను వెనక్కి నెట్టిన కోహ్లీ**

ఇప్పటి వరకు అత్యంత విలువైన సెలబ్రిటీలుగా గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ దిగ్గజ హీరోలు రణవీర్ సింగ్, షారుఖ్ ఖాన్ ను వెనక్కి నెట్టి మరీ విరాట్ కోహ్లీ నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్నాడు. రణవీర్ సింగ్ ఆస్తుల విలువ 203.1 మిలియన్ అమెరికన్ డాలర్లు.. భారత కరెన్సీలో సుమారు రూ. 1700 కోట్లు. ఇక షారుఖ్ ఖాన్ ఆస్తుల విలువ 120.7 మిలియన్ అమెరికన్ డాలర్లు.. భారత కరెన్సీలో సుమారు రూ.1000 కోట్లు. నిజానికి ఈ లిస్టులో 2017 నుంచి టాప్ ప్లేస్ లో కొనసాగిన కోహ్లీ, 2022లో మాత్రం రెండో స్థానంలో నిలిచాడు. మొత్తం ఆరు సార్లు భారత్ లో అత్యంత విలువైన సెలబ్రిటీగా నిలిచి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు.

## క్రికెటర్లలో కోహ్లీ తర్వాతి స్థానంలో ధోనీ, సచిన్




8
సచిన్ టెండూల్కర్
91.3 మిలీయన్ డాలర్లు


అత్యంత విలువైన భారత సెలబ్రిటీల లిస్టులో క్రికెటర్లలో విరాట్ కోహ్లీ తర్వాత టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ నిలిచారు. ధోనీ 95.8 మిలియన్ అమెరికన్ డాలర్లు.. భారత కరెన్సీలో సుమారు రూ. 800 కోట్లను కలిగి ఉన్నాడు. 91.3 మిలియన్ అమెరికన్ డాలర్లు, భారత కరెన్సీలో సుమారు రూ. 750 కోట్లతో ఆ తర్వాతి స్థానంలో సచిన్ నిలిచాడు.



7
ఎంఎస్ ధోని
95.8 మిలీయన్ డాలర్లు



4
అక్షయ్ కుమార్
111.7 మిలీయన్ డాలర్లు



6
దీపికా పదుకొనే
96 మిలీయన్ డాలర్లు



9
అమితాబ్ బచ్చన్
83.6 మిలీయన్ డాలర్లు



10
సల్మాన్ ఖాన్
81.7 మిలీయన్ డాలర్లు





# ప్రాక్టీస్‌లో బుమ్రా స్టన్నింగ్ క్యాచ్

టీ20 వరల్డ్ కప్ లీగ్ స్టేజ్లో సునాయసంగా విజయాలతో హోరెత్తించిన భారత్ కీలక సమరానికి సిద్ధమైంది. అఫ్గానిస్థాన్తో గురువారం బార్బడోస్ వేదికగా సూపర్-8లో తలపడనుంది. గ్రూప్-1లో భారత్, అఫ్గానిస్థాన్తో పాటు ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ ఉన్నాయి. కాగా, అఫ్గాన్తో మ్యాచ్ కోసం భారత ఆటగాళ్లు కఠోర సాధన చేస్తున్నారు. బ్యాటింగ్, బౌలింగ్తో పాటు ఫీల్డింగ్లో చెమటోడుస్తున్నారు.లీగ్ మ్యాచ్లో పేలవ ప్రదర్శన చేసిన విరాట్ కోహ్లి మరోసారి నెట్స్లో తీవ్రంగా ప్రాక్టీస్ చేశాడు. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్తో పాటు బ్యాకప్ పేసర్ ఖలీల్ అహ్మద్ బౌలింగ్లో సాధన చేశాడు. స్పిన్లో సమర్థవంతంగా కోహ్లి షాట్లు ఆడాడు. ఎక్కువ బంతులు బ్యాట్కు మిడిల్లో తాకాయి. అయితే ఖలీల్ బౌలింగ్లో విరాట్ కాస్త ఇబ్బంది ఎదుర్కొన్నాడు. ఈ ఎడమచేతి వాటం బౌలర్ సంధించిన బంతులను జాగ్రత్తగా ఎదుర్కొన్నాడు. కాగా, కీలక పోరులో ప్రతి క్యాచ్, ఒక్క పరుగు ఎంతో కీలకం. దీంతో భారత ఆటగాళ్లతో ఫీల్డింగ్ డ్రిల్స్ను కోచింగ్ స్టాఫ్ ఎక్కువసేపు చేపించింది. ఈ క్రమంలో స్టార్ ఫాస్ట్ బౌలర్ ఒంటిచేత్తో స్టన్నింగ్ క్యాచ్ను అందుకున్నాడు. గాల్లోకి ఎగురుతూ బంతిని ఒడిసిపట్టాడు. అనంతరం బుమ్రా ఫీల్డింగ్ నైపుణ్యాన్ని సహచర ఆటగాళ్లు హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, చాహల్ అభినందించారు. హార్దిక్ ప్రత్యేకంగా బుమ్రాను హగ్ చేసుకుని కంగ్రాట్స్ చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియోను ముంబై ఇండియన్స్ ట్విటర్లో పోస్ట్ చేసింది.కాగా, బలబలాల పరంగా, గత రికార్డుల దృష్ట్యా అఫ్గానిస్థాన్ భారత్దే పైచేయి. ఆడిన ఎనిమిది మ్యాచ్లో టీమిండియా ఏడు విజయాలు సాధించింది. ఓ మ్యాచ్ రద్దైంది. ఈ ఏడాది ఆరంభంలో ఆడిన టీ20 సిరీస్ను 3-0తో రోహిత్ సేన క్లీన్ స్వీప్ చేసింది. రేపటి మ్యాచ్లో భారత తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది.

## చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన!



టీమిండియా మహిళా క్రికెటర్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. మహిళా వన్డే క్రికెట్లో వరుసగా సెంచరీలు నమోదు చేసిన తొలి భారత మహిళా బ్యాటర్గా రికార్డు నమోదు చేసింది. అంతేకాకుండా భారత్ తరఫున మహిళల వన్డే క్రికెట్లో అత్యధిక సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్గాను గుర్తింపు పొందింది.సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్లో భాగంగా బెంగళూరు వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో శతకం సాధించడం ద్వారా స్మృతి మంధానా ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్లో స్మృతి మంధానా(120 బంతుల్లో 18 ఫోర్లు, 2 సిక్సులతో 136) విధ్వంసకర శతకంతో చెలరేగింది. ఇదే సిరీస్లో బెంగళూరు వేదికగానే జరిగిన తొలి వన్డేలోనూ స్మృతి మంధానా(117) సెంచరీ నమోదు చేసింది. అదే జోరును తాజా మ్యాచ్లోనూ కొనసాగించింది. ఇది స్మృతి మంధానాకు ఏడో వన్డే సెంచరీ కాగా.. భారత్ తరఫున అత్యధిక వన్డే శతకాలు నమోదు చేసిన మాజీ వుమెన్స్ క్రికెటర్ మిథాలీ రాజ్ రికార్డును స్మృతి మంధాన సమం చేసింది. అయితే మిథాలీ రాజ్ కంటే 127 ఇన్నింగ్స్లు స్మృతి మంధానా తక్కువగా ఆడింది.మిథాలీ రాజ్ 211 వన్డే ఇన్నింగ్స్లో 7 శతకాలు నమోదు చేయగా.. స్మృతి మంధా 84 ఇన్నింగ్స్లోనే ఈ ఫీట్ సాధించింది. హర్మన్ ప్రీత్ కౌర్(113 ఇన్నింగ్స్లో 5 శతకాలు), పూనమ్ రౌత్(73 ఇన్నింగ్స్లో 3 సెంచరీలు), తిరుష్ కామిని(37 ఇన్నింగ్స్లో 2 శతకాలు) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.ఈ మ్యాచ్లో 136 పరుగులు చేసిన స్మృతి మంధానా వన్డేల్లో కెరీర్ బెస్ట్ స్కోర్ నమోదు చేసింది. ఈ క్రమంలో తన వ్యక్తిగత హయ్యెస్ట్ స్కోర్ రికార్డును అధిగమించింది. 2017లో సౌతాఫ్రికా వేదికగా జరిగిన మ్యాచ్లో స్మృతి మంధానా 135 పరుగులు చేసింది. తాజా మ్యాచ్లో 136 పరుగులతో తన రికార్డును మెరుగుపరుచుకుంది.ఈ మ్యాచ్లో ముందు గా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్లకు 325 పరుగులు చేసింది. స్మృతి మంధానకు తోడుగా కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్(88 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులతో 103 నాటౌట్) సెంచరీతో సత్తా చాటింది.

## పూజా వస్త్రాకర్ సంచలనం..

# ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచిన భారత్



సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్లో టీమిండియా తమ జోరును కొనసాగిస్తోంది. వరుసగా రెండు మ్యాచ్లో విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. తొలి మ్యాచ్లో 143 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా.. రెండో వన్డేలో మాత్రం ఓటమి నుంచి గట్టెక్కింది. బుధవారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో పూజావస్త్రాకర్ సంచలన బౌలింగ్తో 4 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్లకు 325 పరుగులు చేసింది. స్మృతి మంధాన(120 బంతుల్లో 18 ఫోర్లు, 2 సిక్సులతో 136), కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్(88 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులతో 103 నాటౌట్) సెంచరీలతో చెలరేగగా.. రిచా ఘోష్(13 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 25 నాటౌట్) మెరుపులు మెరిపించింది.

సౌతాఫ్రికా బౌలర్లలో ఎమ్లాబా రెండు వికెట్లు తీయగా.. క్లాస్ ఓ వికెట్ పడగొట్టింది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 321 పరుగులు చేసి ఓటమిపాలైంది. కెప్టెన్ లారా వోల్వార్డ్(135 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సులతో 135 నాటౌట్), మరిజన్నే కాప్(94 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులతో 114) సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది.భారత బౌలర్లలో పూజా వస్త్రాకర్(2/54), దీప్తి శర్మ(2/56) రెండేసి వికెట్లు తీయగా.. తెలుగు తేజం అరుంధతి రెడ్డి(1/62), స్మృతి మంధానా(1/13) తలో వికెట్ తీసారు. ముఖ్యంగా చివరి ఓవర్లో పూజా వస్త్రాకర్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చింది. 11 పరుగులను డిఫెండ్ చేయడంతో పాటు రెండు వికెట్లు పడగొట్టింది. భారీ లక్ష్యచేధనలో సౌతాఫ్రికా విజయానికి ఆఖరి ఓవర్లో 11 పరుగులు అవసరమవ్వగా.. పూజా వస్త్రాకర్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి 6 పరుగులే ఇచ్చింది. తొలి బంతికి సింగిల్ రాగా.. రెండో బంతికి బౌండరీ వచ్చింది. దాంతో సఫారీ విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ వరుసగా రెండు వికెట్లు తీసిన పూజా వస్త్రాకర్ మ్యాచ్ను భారత్ వైపు మలుపు తిప్పింది. చివరి 2 బంతుల్లో ఒక్క పరుగే ఇచ్చి విజయలాంఛనాన్ని పూర్తి చేసింది.



# నీరజ్ చోప్రాకు స్వర్ణం



భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా తన సూపర్ ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఈ సీజన్లో మూడో పతకాన్ని సాధించాడు. మంగళవారం ఫిన్లాండ్లో జరిగిన పావో నూర్మి క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచాడు. ప్రపంచ ఛాంపియన్ నీరజ్ జావెలిన్ను ఉత్తమంగా 85.97 మీటర్లు విసిరి టాప్లో నిలిచాడు. అయితే తొలి రెండు ప్రయత్నాల్లో నీరజ్ వెనుకబడ్డాడు. 83.62 మీటర్లు, 83.45 మీటర్లు విసిరాడు.మూడో ప్రయత్నంలో ఉత్తమంగా విసిరిన నీరజ్ తర్వాత ప్రయత్నాల్లో మరోసారి 82.12 మీటర్లు, ఫౌల్, 82.97 మీటర్లతో సరిపెట్టుకున్నాడు. కానీ పోటీదారుల కంటే ఎక్కువ దూరం విసరడంతో నీరజ్ పసిడి సాధించాడు. ఫిన్లాండ్ త్రోయర్ టోనీ రజత పతకం అందుకున్నాడు. అతను ఉత్తమంగా 84.19 మీటర్లు విసిరాడు. కాంస్యాన్ని కూడా ఫ్లిన్లాండ్ క్రీడాకారుడే సాధించాడు. అలివర్ జావెలిన్ను 83.96 మీటర్లు విసిరి మూడో స్థానంలో నిలిచాడు. ఇక రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్, గ్రెనెడా స్టార్ అండర్సన్ పీటర్స్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అతను 82.58 మీటర్లతో ఉత్తమ ప్రదర్శన చేశాడు. కాగా, ఈ సీజన్లో నీరజ్ చోప్రాకు ఇది మూడో పతకం కావడం విశేషం. భువనేశ్వర్లో జరిగిన ఫెడరేషన్ కప్ మీట్లో స్వర్ణం, దోహా డైమండ్ లీగ్ మీట్లో రజతం సాధించాడు. పారిస్ ఒలింపిక్స్ ముంగిట నీరజ్ చోప్రా సూపర్ ఫామ్లో ఉండటం భారత్కు శుభసూచకం.టోక్యో ఒలింపిక్స్లో నీరజ్ చోప్రా పసిడి సాధించిన విషయం తెలిసిందే. 87.58 మీటర్లు విసిరి భారత్కు పతకాన్ని అందించాడు. 2018లో కామన్వెల్త్ గేమ్స్, ఏషియన్ గేమ్స్లోనూ; అలాగే 2023 వరల్డ్ ఛాంపియన్షిప్, ఏషియన్ గేమ్స్లోనూ నీరజ్ స్వర్ణం సాధించాడు.

# శుభ్‌మన్ గిల్ ఘోర తప్పిదం..

## గాయం విషయం దాచిన స్టార్ ఓపెనర్!



టీమిండియా యువ ఓపెనర్ శుభ్మన్ గిల్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. టీ20 ప్రపంచకప్ 2024 కోసం ట్రావెలింగ్ రిజర్వ్గా వెళ్లిన శుభ్మన్ గిల్ను ఉన్నపలంగా టీమిండియా మేనేజ్మెంట్ భారత్కు పంపించింది. శుభ్మన్ గిల్తో పాటు ఆవేశ్ ఖాన్ కూడా భారత్కు రావడం తీవ్ర చర్చనీయాంశమైంది.క్రమశిక్షణ చర్యల్లో భాగంగానే శుభ్మన్ గిల్ను భారత్కు పంపించారని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారంలో వాస్తవం లేదని టీమిండియా బ్యాటింగ్ హెడ్ కోచ్ విక్రమ్ రాథోడ్ తెలిపాడు. శుభ్మన్ గిల్పై క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదని స్పష్టం చేశాడు. 'శుభ్మన్, ఆవేశ్ ఖాన్లను వెనక్కు పంపించడం అనేది హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదు. ఇది ముందుగా అనుకున్న ప్రణాళికే. భారత జట్టు వెస్టిండీస్లో అడుగుపెట్టినప్పుడు.. కేవలం ఇద్దరు రిజర్వ్ ఆటగాళ్లని మాత్రమే ఉంచాలని మేనేజ్మెంట్ నిర్ణయించింది.అమెరికాలో ఉన్నప్పుడు నలుగురు ట్రావెలింగ్ రిజర్వ్ ఆటగాళ్లు ఉండాలని, ఆ తర్వాత కరేబియన్కు వెళ్లేటప్పుడు ఇద్దరు ప్లేయర్లని రిలీజ్ చేయాలని భావించాం. ఇప్పుడు ఆ ప్లాన్ ప్రకారమే.. శుభ్మన్, అవేశ్లను వెనక్కు పంపించడం జరిగింది'అని విక్రమ్ రాథోడ్ వివరణ ఇచ్చాడు.అయితే తాజాగా శుభ్మన్ గిల్ గురించి మరో వార్త బయటకు వచ్చింది. శుభ్మన్ గిల్ కుడి చూపుడు వేలుకు ఐపీఎల్ 2024 సీజన్లోనే గాయమైందని, ఈ విషయాన్ని టీమిండియా మేనేజ్మెంట్కు చెప్పకుండా దాచాడని తెలుస్తోంది. ప్రాక్టీస్ సెషన్లో శుభ్మన్ గిల్ గాయాన్ని గుర్తించిన టీమిండియా ఫిజియోలు వెంటనే ఎన్సీఏకు వెళ్లాలని సూచించినట్లు తెలుస్తోంది.గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, సర్జరీ అవసరమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే గాయానికి సంబంధించి ఎన్సీఏ అధికారులు తుది నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. గాయం విషయం చెబితే జట్టుకు దూరమవుతానని భావించి గిల్ ఈ విషయాన్ని సీక్రెట్గా ఉంచినట్లు అర్థమవుతోంది. గిల్ చేసిన ఈ పనిపై టీమ్మేనేజ్మెంట్తో పాటు సెలెక్టర్లు తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది.



## కోహ్లీ, రోహిత్‌పై వేటు.. ఫార్మాట్‌కు ఒక జట్టు..

# గౌతమ్ గంభీర్ కొత్త ప్రతిపాదన!

టీమిండియా తదుపరి హెడ్ కోచ్గా మాజీ ఓపెనర్, కేకేఆర్ మెంటార్ గౌతమ్ గంభీర్ను నియమించినట్లు తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో కొత్త కోచ్ నియామకంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. గౌతమ్ గంభీర్ను మంగళవారం బీసీసీఐ నియమించిన క్రికెట్ అడ్వైజరీ కమిటీ(సీఏసీ) ఇంటర్వ్యూ చేసినట్లు తెలుస్తోంది.అశోక్ మల్హోత్రా ఛైర్మన్గా జతిన్ పరాంజపే, సులక్షణ నాయక్లతో కూడిన సీఏసీ.. గంభీర్ను సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇంటర్వ్యూకు సంబంధించి బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకున్నా.. నేషనల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. టీమిండియా కోచింగ్ స్టాఫ్కు సంబంధించిన విషయాలతో పాటు సీనియర్ ఆటగాళ్లను కొనసాగించే విషయంపై, ఐసీసీ ట్రోఫీ గెలవకపోవడంపై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది.

అయితే టీమిండియా ఐసీసీ టైటిల్ గెలవాలంటే ఫార్మాట్కో టీమ్ సిద్ధం చేయాలని గంభీర్ ప్రతిపాదించినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20, వన్డే, టెస్ట్లకు మూడు వేర్వేరు జట్లను రెడీ చేయాలని, అప్పుడే ఐసీసీ టైటిల్ గెలవగలమని గంభీర్ సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. సీనియర్ ఆటగాళ్లను టెస్ట్ క్రికెట్కుపరిమితం చేసి కుర్రాళ్లను టీ20ల్లో.. కాస్త అనుభవం కలిగిన ఆటగాళ్లను వన్డే ఫార్మాట్లో కొనసాగించాలని గంభీర్ సూచించినట్లు సమాచారం.అంతేకాకుండా టీమ్ సమష్టి ప్రదర్శనకు తప్పా వ్యక్తిగతంగా ఏ ఆటగాడికి ప్రాధాన్యత ఇవ్వకూడదని కూడా చెప్పినట్లుగా తెలుస్తోంది. టీమిండియా హెడ్ కోచ్గా గంభీర్ భారత క్రికెట్లో విప్లవాత్మక మార్పులు తీసు కొచ్చే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. 35 ఏళ్ల విరాట్ కోహ్లీ, 37 ఏళ్ల రోహిత్ శర్మలకు కూడా గుడ్ బై చెప్పేందుకు గంభీర్ రెడీ ఉన్నట్లు సమా చారం.గతంలో ధోనీ చేసిన మార్పుల తరహాలోనే సీనియర్ ఆటగాళ్లకు ఉద్వా సన పలికి భారత జట్టును కుర్రాళ్లతో నింపేయాలనే ఆలోచనతో గంభీర్ ఉన్న ట్లు తెలుస్తోంది. టీమిండియా హెడ్ కోచ్గా ఆటగాళ్ల విషయంలో గంభీర్కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మరి గంభీర్ తీసుకొచ్చే మా ర్పులు ధోనీ తరహాలో సంచలన విజయాలు అందిస్తాయో.. లేక గ్రేగ్ చాపెల్ తరహాలో విపత్కర పరిస్థితులు ఎదురవుతాయా? అనేది కాలమే సమాధానం చెప్పాలి.

# ఎంబాపే ముక్కు పగిలింది



యూరోపియన్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్లో మాజీ ఛాంపియన్ ఫ్రాన్స్ ఘనంగా బోణీ కొట్టింది. ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్లో 1-0 తేడాతో విజయం సాధించింది. అయితే ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో ఆస్ట్రియా ప్లేయర్ మాక్సీమిలన్ నోబర్ చేసిన పొరపాటు ఫ్రాన్స్కు వరంగా, ఆస్ట్రియాకు శాపంగా మారింది. అసలేం జరిగిందంటే..

హోరాహోరీగా సాగుతున్న మ్యాచ్లో 38వ నిమిషంలో ఫ్రాన్స్ స్టార్ ప్లేయర్ కిలియన్ ఎంబాపే గోల్కు గురిపెట్టాడు. ఈ సమయంలో మాక్సీమిలన్ దాన్ని హెడర్తో ప్రతిఘటించాలనుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు అది సెల్ఫ్ గోల్గా మారింది. దీంతో ఫ్రాన్స్ 1-0తో ఖాతా తెరిచింది. అనంతరం ఆస్ట్రియా స్కోరును సమయం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించినా నిరాశే మిగిలింది. మ్యాచ్ పూర్తయ్యే సమయానికి గోల్ చేయలేకపోయింది.

అయితే ఈ పోరులో ఎంబాపే తీవ్రంగా గాయపడ్డాడు. ముక్కు పగిలి రక్తస్రావం అయ్యింది. బంతిని అందుకోవడానికి గాల్లోకి ఎగిరి ఎంబాపే దెబ్బ తగిలించుకున్నాడు. ఆస్ట్రియా ప్లేయర్ డాన్సో భుజానికి బలంగా తాకడంతో ముక్కు ఎముక చిట్లింది. దీంతో ప్రాథమిక చికిత్స తీసుకున్న అనంతరం అతడు ఆసుపత్రికి వెళ్లాడు. ఈ గాయం మానడానికి సాధారణంగా నాలుగు నుంచి ఆరు వారాల సమయం పడుతుంది. దీంతో ఎంబాపే కొన్ని మ్యాచ్లకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది.యూరోపియన్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్లో జరిగిన మరో మ్యాచ్లో టర్కీ విజయం సాధించి బోణీ కొట్టింది. జార్జియాను 3-1తో చిత్తుగా ఓడించింది. 25వ నిమిషంలో ముల్దర్, 65వ నిమిషంలో అర్దా గులెర్, ఆట కొనసాగింపులో కరీమ్ టర్కీ తరఫున గోల్స్ చేశారు. 32వ నిమిషంలో మికాడాడ్జె గోల్ చేయడంతో జార్జియా స్కోరుబోర్డు ఖాతా తెరిచింది.

# ఐపీఎల్‌తో మొదలై ప్రపంచ కప్‌తో ఒక్కటైన బుమ్రా-సంజనా!



జస్ప్రీత్ బుమ్రా.. అంతగా పరిచయం అక్కర్లేని పేరు. ప్రతీ క్రికెట్ అభిమానికి బుమ్రా వేసే యార్కర్లు, బ్యాటర్లను వణించి బౌలింగ్ సుపరిచితమే. వరల్డ్ బెస్ట్ పేసర్గా కొనసాగుతున్న బుమ్రా.. వ్యక్తిగత జీవితాన్ని అంతే సంతోషంతో గడుపుతున్నాడు. స్టార్ స్పోర్ట్స్ ప్రజెంటర్ సంజనా గణేషన్ను ప్రేమించి పెళ్లి చేసుకున్న బుమ్రా.. గతేడాదే అంగద్ బుమ్రాకు జన్మనిచ్చాడు.

టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ తరఫున బుమ్రా నిప్పులు చెరుగుతుండుగా.. మరోవైపు అతని సతీమని స్టార్ స్పోర్ట్స్ ప్రజెంటర్గా తన మాటలతో అభిమానులను అలరిస్తోంది. పాకిస్థాన్తో మ్యాచ్ అనంతరం ఈ జోడీ సరదాగా చిట్ చాట్ చేసి అభిమానులకు కావాల్సిన నవ్వులను పంచింది. దాంతో ఈ ఇద్దరి లవ్ స్టోరీ తెలుసుకునేందుకు నెటిజన్లు తెగ ఆసక్తి చూపుతున్నారు.


2013లో తొలిసారి..

అందరి ప్రేమ కథల్లానే బుమ్రా-సంజనా లవ్ కూడా స్నేహంతోనే మొదలైంది. ఐపీఎల్ 2013 సీజన్లో బుమ్రా-సంజనా తొలిసారి కలుసుకున్నారు. ఆ సీజన్ ఫైనల్లో సీఎస్కేపై ముంబై ఇండియన్స్ విజయం సాధించి తొలి టైటిల్ను అందుకుంది. ఆ సమయంలో స్టార్ స్పోర్ట్స్ ప్రజెంటర్గా ఉన్న సంజనా గణేషన్.. ముంబై విజయానంతరం ఆ జట్టు ఆటగాళ్లను ఇంటర్వ్యూ చేసింది.
ఈ క్రమంలోనే తొలిసారి బుమ్రాను చూడటంతో పాటు అతనితో మాట్లాడింది. ఆ సీజన్లో బుమ్రా సంచలన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ పరిచయంతో బుమ్రా-సంజనాల మధ్య స్నేహం మొదలైంది.

2019 వన్డే ప్రపంచకప్తో

ఆ తర్వాత చాలా ఏళ్లు ఈ ఇద్దరూ స్నేహితులుగానే ఉన్నారు. కలిసినప్పుడు హాయ్, భాయ్ చెప్పుకునేవారు. అయితే 2019 వన్డే ప్రపంచకప్ సందర్భంగా ఈ ఇద్దరి స్నేహం మరో అడుగు వేసింది. ఇంగ్లండ్ వేదికగా ఈ టోర్నీలో సంజనా గణేషన్ స్టార్ స్పోర్ట్స్ ప్రజెంటర్గా వ్యవహరించింది. ఈ సమయంలో బుమ్రా-సంజనాలు మ్యాచ్లు లేని సమయంలో ఒకరినొకరు కలుసుకునేవారు. దాంతో వీరి స్నేహం కాస్త ప్రేమగా చిగురించింది.రెండేళ్ల పాటు పీకల్లోతు ప్రేమలో మునిగి తేలిన ఈ ఇద్దరూ బాహటంగానే కలిసి తిరిగారు. చివరకు కరోనా లాక్డౌన్ సమయంలో తమ ప్రేమ బంధాన్ని వివాహ బంధంగా మార్చుకున్నారు. 2021 మార్చి 15న పెళ్లి చేసుకున్నారు. సిక్కు సంప్రదాయంలో ఈ ఇద్దరి వివాహం జరిగింది. గతేడాది సెప్టెంబర్ 4న ఈ ఇద్దరికి ఓ కుమారుడికి జన్మించాడు. ప్రస్తుతం వీరి సంసార జీవితం సాఫీగా సాగుతోంది.

# ఓటమి బాధతో కేన్ విలియమ్సన్ సంచనల నిర్ణయం



న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పటికే టెస్టు పగ్గాలను వదిలేసిన విలియమ్సన్ వైట్ బాల్ ఫార్మాట్ కెప్టెన్సీకి గుడ్బై చెప్పాడు. ఇకపై వన్డేల్లో, టీ20ల్లోనూ సారథిగా ఉండనని ప్రకటించాడు. అంతేగాక 2024-25కు సంబంధించిన సెంట్రల్ కాంట్రాక్ట్ను తిరస్కరించనున్నట్లు తెలిపాడు. న్యూజిలాండ్ క్రికెట్ను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంటానని విలియమ్సన్ పేర్కొన్నాడు.

టీ20 వరల్డ్ కప్లో న్యూజిలాండ్ ఘోర వైఫల్యమే కేన్ విలియమ్సన్ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. పొట్టి కప్ చరిత్రలో తొలిసారిగా కివీస్ తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టింది. దాదాపు దశాబ్దం తర్వాత సెమీఫైనల్స్కు చేరలేదు. ఈ మెగాటోర్నీలో గ్రూప్-సీలో ఉన్న బ్లాక్క్యాప్స్ తమ తొలి మ్యాచ్లో అఫ్గానిస్థాన్ చేతిలో 84 పరుగుల ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తర్వాత వెస్టిండీస్తో జరిగిన పోరులో 13 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

అనంతరం పసికూనలు ఉగాండ, పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్లో వరుసగా తొమ్మిది, ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించి గ్రూప్-సీ టేబుల్లో మూడో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే విలియమ్సన్ తీసుకున్న నిర్ణయాలు తనని రిటైర్మెంట్ వైపు అడుగులు వేసేలా చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. న్యూజిలాండ్ తరఫున ఆడటం గొప్ప అవకాశంగా భావిస్తుంటానని, జట్టుకు తిరిగి ఇంకా చేయాలనే కోరిక తనలో ఉందని విలియమ్సన్ చెప్పాడు.

అయితే ఇంకా ఆడతానని పరోక్షంగా ప్రకటించిన విలియమ్సన్ క్రికెట్ ప్రపంచం అవతల పరిస్థితులు మారిపోయాయని, కుటుంబంతో సమయాన్ని గడపడం తనకి ఎంతో ముఖ్యమని చెప్పాడు. టీ20 వరల్డ్ కప్-2026లో బరిలోకి దిగుతారా అనే ప్రశ్నకు.. దానికి ఎంతో సమయం ఉందని, పరిస్థితులు ఎలా మారుతాయో చూద్దామని చెప్పాడు. తన కెప్టెన్సీలో కేన్ మామ ఎన్నో ఘనతలు సాధించాడు.

టెస్టు ఛాంపియన్షిప్-2021లో న్యూజిలాండ్ను విశ్వవిజేతగా నిలిపాడు. 2019 వన్డ్ ప్రపంచకప్, 2021 టీ20 వరల్డ్ కప్లో కివీస్ను ఫైనల్కు చేరాడు. ఇక ఇటీవల తన కెరీర్లో 100 టెస్టుల మైలురాయిని విలియమ్సన్ అందుకున్నాడు. 165 వన్డేలు, 93 టీ20లు ఆడాడు. వీటిల్లో 40 టెస్టులకు, 91 వన్డేలకు, 75 టీ20లకు జట్టును నడిపించాడు.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
గురువారం
20 జూన్ 2024



# సూర్య సినిమా

## నిత్యగా సాక్షి వైద్య

చార్మింగ్ స్టార్ శర్వానంద్ కొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ ని లైన్ అప్ లో ఉంచారు. ఇటీవల 'మనమే'తో అలరించిన శర్వా ఇప్పుడు తన నెక్స్ట్ 37వ సినిమా షూటింగ్‌లో బిజీగా వున్నారు. సెన్సేషనల్ హిట్ సామజవరగమన ని అందించిన రామ్ అబ్బరాజు ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ ఎంటర్టైనింగ్ మూవీని నిర్మిస్తు న్నారు. మేకర్స్ వెరీ ట్యాలెంటెడ్ హీరోయిన్ సాక్షి వైద్యను బోర్డులోకి స్వాగతించారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా ఆమెను నిత్యగా పరిచయం చేశారు. ఈ చిత్రంలో ఆమె ఆర్కిటెక్ట్‌గా కనిపిస్తుంది. శర్వాతో జతకడుతోంది. పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశాల్ చంద్ర శేఖర్ సంగీతం అందిస్తుండగా, జ్ఞాన శేఖర్ వీఎస్ సినిమా టోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. భాను బోగవరపు కథ అందించగా, నందు సవిరిగాన డైలాగ్స్ రాస్తున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. అజయ్ సుంకర సహ నిర్మాత కాగా, కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.



## 'నింద' అందరికీ నచ్చే చిత్రం

**వరుణ్ సందేశ్ హీరోగా 'నింద' అనే చిత్రం రాబోతోంది. ఈ మూవీని ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాథం నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. మైత్రీ మూవీస్ ఈ సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తోంది. ఈ క్రమంలో దర్శక నిర్మాత రాజేష్ జగన్నాథం ఈ చిత్రానికి సంబంధించిన పంచుకున్న విశేషాలివే..**

**మీ నేపథ్యం, సినీ ప్రయాణం గురించి చెప్పండి?**

మాది నర్సాపురం. చదువుల కోసం నెల్లూరు, చెన్నై, యూఎస్ అంటూ తిరిగాను. యూఎస్‌లోనే ఉద్యోగం చేస్తూ ఉండిపోయాను. ఫిల్మ్ మేకింగ్ మీద ఇంట్రెస్ట్ ఉండేది. అక్కడే ఫిల్మ్ మేకింగ్‌లో కోర్సులు కూడా చేశాను. చిన్న చిన్నగా అక్కడే షార్ట్ ఫిల్మ్స్ చేశాను. ఓ షార్ట్ ఫిల్మ్‌కి అవార్డు కూడా వచ్చింది.



**ఇందులో ఎంత వరకు నిజాలుంటాయి? ఎంత వరకు కల్పితం ఉంటుంది?**

కాండ్రకోట మిస్టరీ అని నింద పోస్టర్ వదిలినప్పుడు అందరూ ఘోస్ట్ మీద సినిమా అని రాశారు. సర్లే ఏదో ఒకటి రాశారు.. ప్రమోషన్ కల్పిస్తున్నారని అనుకున్నాను. టీజర్ రావడంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చింది. ఈ చిత్రంలో రియల్ ఇన్సిడెంట్స్‌ను బేస్ చేసుకుని కొన్ని సీన్లు రాసుకున్నాను. కల్పితం కూడా ఉంటుంది.

**నిర్మాతగా ఎందుకు మారారు?**

నింద కథపై నాకు నమ్మకం ఉంది. నిర్మాతల కోసం ప్రయత్నించాను. వేరే వాళ్లు ఎందుకు? నా సినిమాను నేను నిర్మించాలని ఆ తరువాత అనిపించింది. అందుకే నిర్మాతగానూ మారాను. ప్రతీ రోజూ సెట్స్ మీద మా నాన్న గారు కూడా ఉండేవారు. చిన్న చిన్న ఖర్చులని ఆయన మ్యానేజ్ చేసేవారు.

**దర్శకుడిగా సులభంగా అనిపించిందా? నిర్మాతగా సులభంగా అనిపించిందా?**

నాకు క్రియేటివ్ ఫీల్డ్ అంటేనే ఇష్టం. దర్శకుడిగానే నాకు నచ్చింది. నాకు సినిమాలు తీయడమే ఇష్టం. సినిమాను తీయడం కంటే రిలీజ్ చేయడం చాలా కష్టమని ఇప్పుడు అర్థం అవుతోంది.

**'నింద' ఎలా ఉండబోతోంది?**

మలయాళం సినిమాలు చూసి.. ఇలాంటి చిత్రాలు మన వద్ద ఎందుకు రావని అంతా అనుకుంటారు. కానీ నింద చూశాకా.. మన వద్ద కూడా మంచి కాన్సెప్ట్ బేస్డ్ చిత్రాలు వస్తున్నాయి.. ఇదేదో బాగానే ఉందే.. బాగా తీశారే అని అనుకునేలా ఉంటుంది. అందరికీ నచ్చే చిత్రం అవుతుంది.

## దర్శకుడు తేజ ఆవిష్కరించిన పోలీస్ వారి హెచ్చరిక




అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్న "" పోలీస్ వారి హెచ్చరిక "" సినిమా టైటిల్ లోగోను యూత్ ఆడియెన్స్ ఐకాన్ డైరెక్టర్ తేజ మంగళవారం రోజున ఆయన కార్యాలయం లో ఆవిష్కరించారు....!
ఈ సందర్భంగా దర్శకుడు తేజ మాట్లాడుతూ "" ఏ సినిమా కైన ప్రేక్షకులను ఆకర్షించేది , వారిని థియేటర్‌ల వద్దకు నడిచేలా చేసేది టైటిల్ మాత్రమే అని ... ఈ "" పోలీస్ వారి హెచ్చరిక"" అనే టైటిల్ కూడా అలాంటి శక్తివంతమైన మాస్ టైటిల్ అని, ఈ టైటిల్ దర్శక నిర్మాతలకు కొంగు బంగారంగా
మారి విజయాన్ని చేకూరుస్తుందని "" పేర్కొన్నారు....!
"" విజయాలను సెంటిమెంట్‌గా మలుచుకున్న సక్సెస్ ఫుల్
దర్శకుడు తేజగారి చేతుల మీదుగా మా సినిమా పబ్లిసిటీ నీ ప్రారంభించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, దీనిని ఒక శుభసూచిక గా మేము భావిస్తున్నామని నిర్మాత బెల్లి జనార్ధన్ పేర్కొన్నారు....! దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ సినిమా షూటింగ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అద్భుతమైన లొకేషన్ లలో పూర్తి చేశామని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని ..." తెలిపారు.

## సందీప్ కిషన్, త్రినాధ రావు నక్కిన కాంబో



సందీప్ కిషన్ తన ల్యాండ్‌మార్క్ 30వ మూవీ కోసం" ధమాక" డైరెక్టర్ త్రినాధరావు నక్కినతో జతకట్టారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రాజేష్ దండా ఈ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ సినిమా ఇప్పుడు హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ మూవీ హ్యూజ్ స్కేల్ లో రూపొందుతోంది. లవ్ అండ్ ఎమోషన్‌తో నిండిన హార్ట్ వార్మింగ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌లను తీసుకురావడంలో పేరుపొందిన త్రినాధరావు నక్కిన, సందీప్ కిషన్‌ని కంప్లీట్ డిఫరెంట్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. అతని క్యారెక్టరైజేషన్ కంప్లీట్ రిఫ్రెషింగా వుంటుంది. త్రినాధ రావు నక్కినతో సక్సెస్ ఫుల్ పార్ట్నర్‌షిప్ వున్న రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే , డైలాగ్‌లను రాశారు. ఈ మూవీ వారి కాంబో నుంచి సిగ్నేచర్ ఎంటర్టైనర్ అవుతుంది. యంగ్ అండ్ ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. నిజార్ షఫీ డీవోపీ కాగ, చోటా కె ప్రసాద్ ఎడిటర్. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.

## 'లక్కీ భాస్కర్' మొదటి గీతం "శ్రీమతి గారు"

దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరి కలయికలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న "లక్కీ భాస్కర్" చిత్రం నుంచి "శ్రీమతి గారు" గీతం విడుదల వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ "మహానటి", "సీతా రామం" వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు "లక్కీ భాస్కర్" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. "లక్కీ భాస్కర్" సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచేసింది. జాతీయ అవార్డు గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి "శ్రీమతి గారు" అనే మొదటి గీతాన్ని జూన్ 19వ తేదీన చిత్ర బృందం ఆవిష్కరించింది. జి.వి. ప్రకాష్ కుమార్ స్వరపరిచిన ఈ మెలోడీ ఎంతో వినసొంపుగా ఉంది. వయోలిన్‌తో మొదలై, ఫ్లూట్ మెలో డీగా మారి, డ్రమ్ బీట్‌లతో మరో స్థాయికి వెళ్లి.. జి.వి. ప్రకాష్ కుమార్ ప్రత్యేక శైలిలో ఎంతో అందంగా సాగింది ఈ పాట. విశాల్ మిశ్రా, శ్వేతా మోహన్‌లు తమ మధుర స్వరా లతో చక్కగా ఆలపించి, పాటకు మరింత అందాన్ని తీసుకువ చ్చారు. 'లక్కీ భాస్కర్' చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక నిపుణులు పని చేస్తు న్నారు. నిమిష్ రవి ఛాయాగ్రాహ కుడిగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి కళా దర్శకుడిగా బంగ్లాన్, ఎడిటర్‌గా నవీన్ నూలి బాధ్య తలు నిర్వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు- 500143చూశాక మీ పేరెంట్స్ ను గుర్తుతెచ్చుకుంటారు



ప్రణవ్ ప్రీతం, షాజ్ఞ శ్రీ వేణున్ జంటగా నటిస్తున్న సినిమా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143ః. ఈ చిత్రాన్ని ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందించారు డైరెక్టర్ శ్రీనాథ్ పులకురం. బ్లాక్ ఆంట్ పిక్చర్స్ బ్యానర్ పై శ్రీమతి కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్ రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరించారు. ఇంటర్మీడియట్ టీనేజ్ లవ్ స్టోరీగా ఈ సినిమా తెరకెక్కింది. సెన్సార్ నుంచి యూ.ఏ సర్టిఫికేట్ అందుకున్న 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143ః సినిమా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్ర గ్రాండ్ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదర్శకుడు శ్రీనాథ్ పులకురం మాట్లాడుతూ - 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143ః సినిమా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఆ రోజు మా జీవితాల్లో ఒక బిగ్ డే అనుకోవాలి. ఎన్నో ఇబ్బందులు దాటి మా సినిమాను రిలీజ్ వరకు తీసుకురావడమే పెద్ద విజయంగా భావిస్తున్నాం. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా. యువత, ఫ్యామిలీ అందరూ చూడొచ్చు. ట్రైలర్ లో మీరు సినిమా క్వాలిటీ ఎంత బాగుందో చూశారు. మేము క్వాలిటీలో కాంప్రమైజ్ కాకుండా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143ః సినిమా తెరకెక్కించాం. ఈ సినిమా రిహార్సల్స్, వర్క్ షాప్స్‌కు కొన్ని నెలల టైమ్ కేటాయించాం. ఆర్టిస్టులను మా ఊరు పుంగనూరు తీసుకెళ్లి రాయలసీమ యాస నేర్పించాం. డబ్బింగ్ కోసమే 8 నెలల టైమ్ వెచ్చించాం. దీన్ని బట్టి మేము మూవీ క్వాలిటీ విషయంలో ఎంత జాగ్రత్తలు తీసుకున్నామో అర్థం చేసుకోండి. సినిమా మీద ప్యాషన్ తో ఇదంతా చేశాం. మనం ఉన్నా లేకున్నా సినిమా మాత్రం ఎప్పటికీ నిలిచిఉంటుంది. ఆ సినిమా బాగుండాలి. నేను పుట్టి పెరిగింది చదివింది పుంగనూరులో. మా ఊరు గురించి పెద్దగా ఎవరికీ తెలియదు. అలాంటి మా ఊరి పేరును టైటిల్ లో పెట్టి మా ఊరిలోనే సినిమా చిత్రీకరించాం. అలా మా ఊరుకు నా వంతుగా ఒక గుర్తింపు తీసుకురావడం గర్వంగా ఉంది. నేను ఒక పెద్ద ప్రొడక్షన్‌లో సినిమా చేయాలి. కానీ అది కుదరలేదు. అప్పుడు సొంతంగా నేనే సినిమా చేయాలని ప్రయత్నాలు మొదలుపెట్టాను.


షామా సికిందర్

## కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం.. ఓ మంచి ఘోస్ట్



వెన్నెల కిషోర్, నందితా శ్వేత, నవమి గాయక్, షకలక శంకర్, రజత్ రాఘవ్, నవిన్ నేని, రఘుబాబు ప్రధాన పాత్రల్లో నటించిన హారర్, కామెడీ ఎంటర్‌టైనర్ %ావీ+% (ఓ మంచి ఘోస్ట్). మార్క్ సెట్ నెట్‌వర్క్స్ బ్యానర్ మీద డా.అబినికా ఇనాబతుని నిర్మించిన ఈ చిత్రానికి శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..దర్శకుడు శంకర్ మార్తాండ్ మాట్లాడుతూ.. 'ఈ మూవీ స్క్రిప్ట్, డైలాగ్స్‌లో సహాయం చేసిన నా డైరెక్షన్ టీంకి, మత్తు వదలరా డైరెక్టర్ రితేష్ రానా గారికి థాంక్స్. మా నిర్మాత ఫాదర్ రాధాకృష్ణ గారికి థాంక్స్. అనూప్ రూబెన్స్ గారి వల్లే ఈ సినిమా ప్రారంభం అయింది. మా మీదున్న నమ్మకంతో అబినికా ఈ సినిమాను నిర్మించారు. సెట్స్ మీద మేం ఏం అడిగినా ఇచ్చారు. అలాంటి నిర్మాతలు ఇంకా ఎన్నో సినిమాలు తీయాలి. అనూప్ గారు ఆర్ఆర్ ఇచ్చిన తరువాత సినిమా నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లింది. మా ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. ఆండ్రూ గారి కెమెరా వర్క్ బాగుంటుంది. ఫైట్ మాస్టర్ గారు తక్కువ టైంలోనే మాకు కావల్సిన అవుట్ పుట్ ఇచ్చారు. ఆర్ట్ వర్క్ కూడా బాగుంటుంది. మా సినిమాను రిలీజ్ చేస్తున్న ఏసియన్ ఫిల్మ్స్, బాలాజీ ఫిల్మ్స్‌కి థాంక్స్. మా చిత్రం జూన్ 21న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత డా.అబినికా ఇనాబతుని మాట్లాడుతూ..లి 'నిర్మాతగా ఇది మాకు మొదటి చిత్రం. శంకర్ గారు ఎంత బాగా కథ చెప్పారో.. అంతకు మించి అనేలా సినిమాను తీశారు. అందరూ చూడదగ్గ చిత్రమిది.



## 'లెవెన్' యూనిక్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్

నవీన్ చంద్ర, లోకేశ్ అజ్ల్స్, ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ తెలుగు తమిళ్ బైలింగ్వల్ 'లెవెన్' టీజర్ ని లాంచ్ చేసిన హీరో నిఖిల్ నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఈ సినిమా టీజర్ ని హీరో నిఖిల్ ట్విట్టర్ ద్వారా లాంచ్ చేశారు. ''లెవెన్' టీజర్ చాలా ఎంగెజింగ్ అండ్ స్టన్నింగ్ గా వుంది. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్" చెప్పారు నిఖిల్. 'రంజిత్ లాంటి ఎఫిషియంట్ పోలీస్ ఆఫీసర్ ఈ కేసుని ఎందుకు క్రాక్ చేయలేకపోయాడో ఇప్పుడు అర్థమౌతోంది' అంటూ నవీన్ చంద్ర వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ అవుట్ అండ్ అవుట్ ఎంగేజింగ్ గా వుంది. లోకేశ్ అజ్ల్స్ ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ని చాలా యూనిక్ అండ్ గ్రిప్పింగ్ గా ప్రజెంట్ చేశారు. నవీన్ చంద్ర పెర్ఫార్మెన్స్ క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. మ్యూజిక్, విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్ లో వున్నాయి. టీజర్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. లెవెన్ కథ విన్న వెంటనే చాలా బావుందనిపించింది. ఈ సినిమాని తమిళ్, తెలుగు ఒరిజినల్ గా, ఒక షాట్ ని రెండు సార్లు షూట్ చేయడం జరిగింది. ఎనిమిది నెలలు ప్రీ ప్రొడక్షన్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ కోసం ఇంత పాషన్ గా పని చేసిన నిర్మాతలని నేను ఇప్పటిదాక చూడలేదు. సినిమాకి కావాల్సిన ప్రతిది సమకూర్చారు. ఈ సినిమాతో తెలుగులోకి వస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.